ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 15, డిసెంబర్ 2025 | 16 పేజీలు

# పొంగులేటి ఇలాకాలో ..

# ప్రతిపక్షాల పాగా




- రెండో విడతలో మిశ్రమ ఫలితాలు
- కాంగ్రెస్ కు అధిక స్థానాలు లభించిన సంతృప్తి లేని రిజల్ట్
- ప్రశాంతంగా ముగిసిన రెండో విడత ఎన్నికలు
- పోలింగ్ 91.21 శాతం నమోదు
- 2,26,417 మంది ఓటు హక్కు వినియోగం
- పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లాలో జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, ఇండిపెండెంట్ అభ్యర్థులు హోరా హోరీగా తలపడ్డారు. అధికార పార్టీ బలపరచిన అభ్యర్థులకు ప్రతిపక్ష పార్టీలు బలపరిచిన అభ్యర్థులు ముచ్చమటలు పట్టించారు. పలు గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి మట్టి కరిపించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో ప్రతిపక్ష అభ్యర్థుల గెలుపు ఆయా పార్టీలకు కొత్త ఉత్సాహాన్ని తెప్పించాయి. రాష్ట్ర మంత్రివర్గంలో రెండో స్థానంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తన సొంత నియోజకవర్గంలో అనుకున్న స్థాయిలో కాంగ్రెస్ కు ఫలితాలు లభించకపోవడం చర్చిని అంశంగా మారింది. ఓటింగ్ శాతం ఎక్కువగా ఉన్న పెద్ద పంచాయతీలలో కాంగ్రెస్ కు భంగపాటు ఎదురైంది.



ఖమ్మం రూరల్ మండలంలో సిపిఎం పార్టీ హనుయంగా తన బలాన్ని పెంచుకొని స్థానికంగా పాగా వేయటం విశేషం. మంత్రి పొంగులేటి ఇలాకలో కాంగ్రెస్ కు తిరుగులేని స్థానాలు లభిస్తాయి అని ఆ పార్టీ అంచినా వేసినప్పటికీ ఫలితాలు మాత్రం అందుకు తగ్గట్టుగా రాకపోవడం మిశ్రమ ఫలితాలు రావడం తీవ్ర నిరాశను కల్పించినట్లయిది. కాంగ్రెస్ కు వచ్చిన స్థానాల కంటే ప్రతిపక్షాలకు వెళ్లిన గ్రామపంచాయతీలు బలమైనవిగా ఉండటం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తుంది.

**పోలింగ్ నమోదైన తీరు**

రెండవ విడత ఆరు మండలాల పరిధిలోని 160 గ్రామ పంచాయతీలకు, 1379 వార్డులకు నిర్వహించిన ఎన్నికలలో 91.21 శాతం పోలింగ్ నమోదయింది. ఉదయం 9 గంటల వరకు 27.78 శాతం, 11 గంటలకు 64.32 శాతం, 1 గంట వరకు 85.95 శాతం పోలింగ్ నమోదు కాగా, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. వారితో కలిపి మొత్తం ఖమ్మం జిల్లాలో 91.21 శాతం పోలింగ్

2 లో..



2 లో..



# పోలింగ్ ప్రశాంతం

- ఏడు మండలాల్లో 74.39 శాతం పోలింగ్
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీలు

**కొత్తగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం నిర్వహించిన రెండవ విడత ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, ఈ ప్రాంత ప్రజలు ఒక పండుగ వాతావరణం పల్లెల్లో వెదజల్లింది. జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికలు, కట్టుదిట్టమైన భద్రత, సమర్థవంతమైన నిర్వహణతో ఎన్నికలను సజావుగా నిర్వహించడం జరిగింది. ఈ రెండవ విడత ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా మొత్తం 1,96,395



## సమస్యాత్మక గ్రామాలలో పర్యటించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

16 లో..

## పొంగులేటి ఇలాకాలో ప్రతిపక్షాల పాగా

నమోదయింది.కామేపల్లి మండలంలో ... కామేపల్లి మండలంలో పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఏకగ్రీవంతో సహా. మొత్తం పంచాయతీలు 24 కాంగ్రెస్16 గెలుపొందాయి. బిఆర్ఎస్ 6 16 స్థానాల్లో విజయం సాధించారు. టీడీపీ 1 స్థానంలో గెలవడం విశేషం.సిపిఐ మరొక స్థానాన్ని నిలబెట్టుకుంది.

**ఖమ్మం రూరల్‌లో...**

ఖమ్మం రూరల్ మండలంలో 8 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోగా, ఐదు స్థానాల్లో బిఆర్ఎస్, నాలుగు స్థానాల్లో సిపిఎం, రెండు స్థానాల్లో సిపిఐ, మరొకటి ఇండిపెండెంట్ స్థానం గెల్చుకుంది.ముదిగొండలో...ముదిగొండ మండలంలో 25 గ్రామ పంచాయతీలకు గాను ఏకగ్రీవం అయినా ఒక పంచాయతీతో కలుపుకొని కాంగ్రెస్ కు 16, సిపిఎం కు 7, టిఆర్ఎస్ 2 స్థానాలలో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ ఆశించడం మేరకు ఫలితాలు సాధించలేకపోయింది. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు తమ బలాన్ని యధానంగా కొనసాగిస్తూ తిరుగులేని విజయాన్ని సాధించడం చర్చిని అంశమైంది. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా కూడా స్థానికంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆశించిన మేరకు హస్తం పార్టీ ఆధిత్యాన్ని పూర్తిస్థాయిలో సాధించలేకపోయింది. నెలకొండపల్లిలో ఫలితాలు మిశ్రమంలో లభించాయి. అధికార కాంగ్రెస్ పార్టీ మండలంలో బోల్తా పడింది. ప్రతిపక్ష పార్టీలు బలం పుంజుకున్నాయి. తిరుమలాయపాలెం, కూసుమంచి మండలంలోను హస్తం పార్టీకి ఆశించిన మేరకు ఫలితాలు రాకపోవడం నిరాశ కలిగించింది. ప్రతిపక్ష పార్టీలు తమ బలాన్ని పాలేరు నియోజకవర్గంలో బలంగా నిలిచాయి.మండలాలు వారిగా పోలింగ్ పర్సంటే పరిశీలిస్తే కామేపల్లి మండలంలో 87.03 శాతం, ఖమ్మం రూరల్ మండలంలో 93.76 శాతం, కూసుమంచి మండలంలో 90.92 శాతం, ముదిగొండ మండలంలో 91.52 శాతం, నేలకొండపల్లి మండలంలో 91.69 శాతం, తిరుమలాయపాలెం మండలంలో 91.57 శాతం పోలింగ్ నమోదయింది. మొత్తం 2 లక్షల 48 వేల 239 మంది ఓటర్లకు గాను 2 లక్షల 26 వేల 417 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.పోలింగ్ రోజే సర్పంచ్ అభ్యర్థి మృతి :నేలకొండపల్లి మండలం అనాసాగర్ గ్రామపంచాయతీ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన దామాల నాగరాజు తీవ్ర అస్వస్థకు లోనై ఎన్నికల రోజే మృతి చెందటం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికలకు ఒక రోజు ముందు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. ఒత్తిడికి లోనై తీవ్రఅస్వస్థకు గురి రావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. నాగరాజు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**హోరాహోరీగా రెండో విడత పోలింగ్:**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ హోరాహోరీగా జరిగింది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు భారీగా తరలివచ్చారు. గ్రామాల్లో ఎన్నికల వాతావరణం పూర్తిగా వేడెక్కింది. పాలేరు అసెంబ్లీ పరిధిలో ఎన్నికలపై ప్రత్యేక దృష్టి నెలకొంది. అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. గ్రామాల వారీగా అభ్యర్థులు గెలుపు కోసం చివరి క్షణం వరకు ప్రచారంలో పాల్గొన్నారు. స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు అంశాలు ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా వినిపించాయి.

**డబ్బు,మద్యం ఏరులై పారిన వైనం :**

ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం ఏరులై పారినట్లు గ్రామాల్లో జోరుగా చర్చ సాగింది. ఓటర్లను ప్రభావితం చేసేందుకు కొందరు అభ్యర్థులు, వారి అనుచరులు ప్రయత్నాలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. గ్రామాల్లో పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. ఆరు మండలాల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చాయి. కొన్ని గ్రామాల్లో స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలోకి దిగారు. కుటుంబ రాజకీయాలు, వర్గ విభేదాలు కూడా ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపేలా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా యువత, మహిళలు తమ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు.పోలింగ్ కేంద్రాల్లో ఉద్రిక్త తకొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. అభ్యర్థుల మద్దతుదారుల మధ్య వాగ్వాదాలు జరిగాయి. పోలీసులు వెంటనే పరిస్థితిని అదుపులోకి తీసుకుని పోలింగ్ ప్రక్రియకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ఎక్కడా పెద్ద ఎత్తున హింసాత్మక ఘటనలు జరగకపోవడం ఊరట కలిగించింది.ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. పోలీస్ బందోబస్తు, వెబ్‌కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు ఏర్పాటు చేయడం ద్వారా పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చారు. సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించారు. అధికారులు ఓటింగ్ శాతం పెంచేందుకు ఓటర్లను ప్రోత్సహించే చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా 6 మండలాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.ఆరు మండలాలలో ఫలితాలు చివరి క్షణం వరకు గ్రామాల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. వార్డుల వారిగా ఫలితాలు వెల్లడవుతున్న నేపథ్యంలో సర్పంచ్ స్థానం ఎవరికి దక్కుతుందో అనే నరాలు తెగే ఉత్కంఠత నెలకొంది. ఒక్కొక్క వార్డు ఫలితాలు వెల్లడి అవుతుండగా గెలుపొందిన వార్డు సభ్యులు తమ ఆనందంతో సహచర కార్యకర్తలతో పండగ వాతావరణంలో సందడి చేశారు. తమ అభిమాన పార్టీ అభ్యర్థులు గెలుపొందడంతో గ్రామాలలో హడావుడి చేస్తూ కేరింతల కొడుతూ రంగులు చల్లుకుంటూ బాణాసంచా పేలుళ్లతో హంగామా చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామాలలో పోలీసులు రాత్రి పొద్దు పోయే వరకు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. గ్రామాలలో 144 సెక్షన్ విధించి ర్యాలీలు, సభలు ,సమావేశాలు కవ్వింపు చర్యలకు తావు లేకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు.మొదటి విడత ఎన్నికల్లో సాధించిన స్థానాలు పార్టీల వారీగా :మొదటి విడతలో జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవాలతో కలుపుకొని సాధించిన స్థానాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల పరిధిలో 192 గ్రామాలకు గాను కాంగ్రెస్ మొత్తం 136, బి ఆర్ ఎస్ 34, సిపిఎం 10, సిపిఐ 6, ఇతరులు ఆరు స్థానాల్లో విజయం సాధించారు. మండలాల వారిగా ఒకసారి పరిశీలిస్తే మధిర మండలంలో 27 గ్రామపంచాయతీలకు గాను కాంగ్రెస్ 19, బి ఆర్ ఎస్ 6, సిపిఎం 1 ఇతరులు 1. బోనకల్ మండలంలో 22 గ్రామ పంచాయతీలకు గాను కాంగ్రెస్ 14, బిఆర్ఎస్ 4, సిపిఎం 3, ఇతరులు 1. చింతకాని మండలంలో 26 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ 13,బిఆర్ఎస్4, సిపిఎం 4, సిపిఐ 5 స్థానాలు దక్కించుకున్నారు. ఎర్రుపాలెం మండలంలో 31 గ్రామాలకు గాను కాంగ్రెస్36,బిఆర్ఎస్ 5 స్థానాల్లో విజయం సాధించారు. రఘునాథపాలెం మండలంలో 37 గ్రామాలకు గాను కాంగ్రెస్ 26,బిఆర్ఎస్11 స్థానాల్లో విజయం సాధించారు. వైరా మండలంలో 22 పంచాయతీలకు గాను కాంగ్రెస్ 20,బిఆర్ఎస్1, సిపిఎం 1 ఒక స్థానాల్లో అభ్యర్థులు విజయం సాధించారు. కొనిజర్ల మండలంలో 27 గ్రామ పంచాయతీలు ఉండగా వీటిల్లో కాంగ్రెస్ 18,బిఆర్ఎస్3, సిపిఎం 1, సిపిఐ 1, ఇతరులు నాలుగు స్థానాల్లో విజయం సాధించారు. మూడో విడత పంచాయతీ ఎన్నికలు ఈనెల 17న జరగనున్నాయి. ఈ ఎన్నికలు విజయవంతం చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# పోలింగ్ ప్రశాంతం...

**(మొదటి పేజీ తరువాయి..)**

మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,62,323 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫలితంగా మొత్తం పోలింగ్ శాతం 74.39 శాతంగా నమోదైంది. ఇది ప్రజల్లో ఎన్నికల పట్ల ఉన్న అవగాహన, ఆసక్తిని స్పష్టంగా కనబడుతుంది. పురుష ఓటర్లు 80,037 మంది, కాగామహిళా ఓటర్లు 82,284 మంది, ఇతరులు ఇద్దరు ఉన్నారు. మహిళా ఓటర్లు పురుషుల కంటే స్వల్పంగా ఎక్కువ సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం గమనార్హం. ఇది జిల్లాలో మహిళల రాజకీయ చైతన్యం పెరిగింది అనుకోవచ్చు. ఈ ఎన్నికలు మండలాల వారీగా పోలింగ్ శాతాలను పరిశీలిస్తే, చాలా మండలాల్లో 85 శాతం పైగా ఓటింగ్ నమోదు కావడం విశేషం.అన్నపురెడ్డిపల్లి మండలంలో 85. శాతం , అశ్వరావుపేట మండలంలో 87.86 శాతం,చంద్రుగొండ మండలంలో 85.93 శాతం, చుంచుపల్లి మండలంలో 66.19 శాతం,దమ్మపేట మండలం: 85.73 శాతం,ములకలపల్లి మండలంలో 86.59 శాతం,పాల్వంచ మండలంలో: 86.58 శాతం, ఓట్లు నమోదు అయినవి. అశ్వరావుపేట మండలం అత్యధికంగా 87.85 శాతం పోలింగ్ నమోదు చేసుకోగా, చుంచుపల్లి మండలంలో పోలింగ్ శాతం 66.19గా నమోదైంది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల భారీ రద్దీగా కనిపించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేయడానికి వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దివ్యాంగుల కోసం ర్యాంపులు, వృద్ధుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం పట్ల జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపారు. కొన్నిచోట్ల యువత తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోవడం ఎన్నికల ఉత్సాహాన్ని మరింత పెంచింది.



**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీలు...**

ఎన్నికల నిర్వహణలో సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... "రెండవ విడత ఎన్నికలు పూర్తిగా ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగిశాయని అన్నారు. ప్రజలు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏడు మండలాల్లో మండ లాల వారీగా అధిక ఓట్లు పోలింగ్ నమోదు కావడం ప్రజాస్వామ్యానికి మంచి సంకేతం" అని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**ఏడు మండలాల్లో 74.39 శాతం పోలింగ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మధ్యాహ్నం 1.00 గంటల వరకు జిల్లాలో మొత్తం 1,96,395 మంది ఓటర్లు ఉండగా, 1,13,064 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అన్నపురెడ్డిపల్లి 85.26 శాతం, అశ్వరావుపేట 75.09 శాతం, చంద్రుగొండ 85.79 శాతం, చుంచుపల్లి 54.39 శాతం, దమ్మపేట 84.27 శాతం, ములకలపల్లి 74.26 శాతం, పాల్వంచ 69.62 శాతం కలిపి మొత్తం 74.39 శాతం పోలింగ్ నమోదైంది.

## కేయూ మహిళా వాలీబాల్ జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 14 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళా వాలీబాల్ జట్టును ఎంపిక చేసినట్లు కేయూ క్రీడాకార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడులోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారన్నారు. క్రీడాకారులకు కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్ర అభినందనలు తెలిపారు.

## సేంద్రియ జీవనానికి భరోసా

### - ఆర్ట్స్ కళాశాలలో న్యాచురల్ ఉత్పత్తుల సంత ముగింపు వేడుక

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 14 ప్రభాతవార్త :**

ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన మూడు రోజుల న్యాచురల్ సేంద్రియ ఉత్పత్తుల సంత ఆదివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి సిటీ స్పెషల్ బ్రాంచ్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జితేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సందర్శించారు. సేంద్రియ ఉత్పత్తుల, వివరాలను ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన జీవనానికి సేంద్రియ ఉత్పత్తులు ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ స్టాల్ నిర్వాహకులను అభినందించారు. చిన్నారుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందించేందుకు సామాజికవేత్త, మిల్లెట్స్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ పాఠశాలలలో నిర్వహిస్తున్న "చిన్నారులకు చిరుధాన్యాలతో చిరుతిళ్లు" కార్యక్రమ వివరాలను అడిషనల్ కమిషనర్ జితేందర్ రెడ్డి తెలుసుకొని, ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు. చిన్న వయసు నుంచే చిరుధాన్యాలపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్య భద్రత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహకులు భయ్యా సారయ్య ముఖ్యఅతిథిని ఘనంగా అభినందించారు. సంత విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతీఒక్కరికీ సారయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్టాల్ నిర్వాహకులు అడిషనల్ కమిషనర్ జితేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

# కామేపల్లి మండలంలో పంచాయతీ ఎన్నికల్లో హస్తం దే హవా

### 24 పంచాయతీలో కాంగ్రెస్ 16

### బిఆర్ఎస్ 6, సిపిఐ 1, టిడిపి 1 విజయం

కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



















కామేపల్లి మండలంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. మండలంలో మొత్తం 24 గ్రామ్ పంచాయ తీలు ఉండగా వాటిలో 5 పంచాయతీల ను కాంగ్రెస్ ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఊటుకూరు పంచాయతీని కాంగ్రెస్ మద్దతుతో సిపిఐ పార్టీ గెలుచుకుంది. రెండో విడత జరిగిన ఆదివారం జరిగిన పోలింగ్ లో 18 పంచాయతీలలో ఎన్నిక లు జరగగా 11 పంచాయతీలను కాంగ్రెస్, 6 పంచాయతీలను బిఆర్ఎస్, కామేపల్లి పంచాయతీని బిఆర్ఎస్, బీజేపి, జనసే న పార్టీల మద్దతు టిడిపి విజయం సా ధించింది. ఎన్నికల ఫలితాలలో అధికార పార్టీ ప్రథమ వరసలో నిలవగా ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ ద్వితీయ స్థానంలో నిలిచింది. టిడిపి, సిపిఐ పార్టీలు ఒక్కొక్క స్థానంలో విజయం సాధించడం జరిగిం ది. మండలంలో గెలుపొందిన సర్పంచుల వివరములు ఇలా ఉన్నాయి. 1. కొత్త లింగాలలో ఇట్టా శ్రీనివాసరావు ( కాంగ్రెస్) 2. తాళ్ల గూడెంలో లకావత్ సునీత (కాంగ్రెస్) 3. రామకృష్ణాపురంలో అజ్మీర ద్వాలీ ( కాంగ్రెస్) 4. పండితాపురంలో ధరావత్ అనురాధ ( కాంగ్రెస్) 5. పింజరమడుగులో గుగులోత్ బాషా ( కాంగ్రెస్) 6. నెమలిపురిలో భూక్య బలరాం ( కాంగ్రెస్) 7. సాతానిగూడెంలో భూక్య రెడ్యా ( కాంగ్రెస్) 8. గోవింద్రాలలో బానోతు కమల దేవ య్య( కాంగ్రెస్) 9. టేకుల తండాలో జరపల రెడ్డి ( కాంగ్రెస్) 10. పొన్నెకల్లు లో గుగులోతు భూమిక ( కాంగ్రెస్) 11. రుక్కి తండాలో గుగులోతు రమాదేవి ( కాంగ్రెస్) 12. కామేపల్లి లో అజ్మీర బుల్లి ( టిడిపి) 13. ముచ్చర్ల లో జాటోత్ జాయ్ లూసి బిఆర్ఎస్ ) 14. గరిడేపల్లి లో ధరావత్ కంసలి (బిఆర్ ఎస్ ) 15. బాసిత్ నగర్ లో బదావత్ సాజి (బిఆర్ఎస్ ) 16. జాస్తిపల్లిలో ధరావత్ నాగమణి బిఆర్ ఎస్ ) 17. బర్లగూడెంలో మాలోత్ కిషన్ నాయక్ (బిఆర్ఎస్ ) 18. మద్దులపల్లి లో పడిగ నాగమణి (బిఆర్ఎస్ ).

# ఆటలు ఆడేదెలా? -మొక్కలు నిరుపయోగంగా క్రీడప్రాంగణాలు

### విరిగిన పోల్స్ -పెరిగిన పిచ్చి మొక్కలు

### పట్టించుకోని పాలకులు అధికారులు

వైరా రూరల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త




గ్రామీణ ప్రాంతంలోని యువకులు క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వం రూ లక్షలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది అవి ప్రస్తుతం ఎందుకు పనికి రాకుండా నిరుపయోగంగా మారాయి. పిచ్చి చెట్లు పెరిగి బోర్డులు కూడా కూలిపోవడంతో పలు గ్రామాల ప్రజలు పెద్ద దెబ్బలు వేయడం వేస్ట్ సామాగ్రి వంటివి వేస్తున్నారు. ప్రస్తుతం వాటిని పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు ప్రభుత్వం కొలువులు సాధించాలని కోరిక ఉన్న యువకులు రోడ్లపైనే వ్యాయామాలు చేయాల్సి న పరిస్థితి దాపరించింది పట్టించుకోని పాలకులు అధికారులు అసలే అంతంత మాత్రమే ఉన్న క్రీడ ప్రాంగణాలను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పట్టించుకోని వినియోగంలోకి తీసుకొస్తుందనుకుంటే అది కూడా చేతులెత్తేసింది దీంతో ఆ ప్రాంగణాల్లో పిచ్చి చెట్లు మొలిచి అడవులను తలపిస్తుంటే క్రీడల కోసం ఏర్పాటుచేసిన పోల్స్ విరిగి తుప్పు పట్టి పోతున్నాయి పలుచోట్ల క్రీడా ప్రాంగణం అనే బోర్డు కూడా అగపడని దుస్థితి ఏర్పడింది ఇకనైనా సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోని క్రీడా ప్రాంగణాలపై దృష్టి సారించి ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామీణ యువకులు ప్రజలు కోరుతున్నారు. మండలంలో ఇలా వైరా మండలంలో మొత్తం 22 గ్రామపంచాయతీ లు ఉండగా మరో మూడు శివారు గ్రామాలు ఉన్నాయి ఇందులో ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో అష్టగుర్తి దాచాపురం గరికపాడు గొల్లపూడి ఖానాపురం కొండకుడిమ స్నానాల లక్ష్మీపురం రెబ్బవరం వల్లాపురం విప్పలమడక గ్రామాల్లో క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయగా పంచాయతీ నిధులనుంచి గన్నవరం లింగన్నపాలెం కేజీ సిరిపురం తాటిపూడి గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు మిగిలిన ఎనిమిది గ్రామపంచాయతీలో అసలు క్రీడా ప్రాంగణాలను ప్రారంభించలేదు ప్రస్తుతం ఆ క్రీడా ప్రాంగణాలు దేనికి పనికి రాకుండా నిరుపయోగంగా మారాయి ప్రజాధనం దుర్వినియోగం మండలంలోని 10 గ్రామపంచాయతీల్లో కూలీల ఖర్చుతో కలిసి సుమారు రూ 2.81 .386 లక్షల అంచనా వ్యయంతో క్రీడా ప్రాంగణాలు ప్రారంభించారు అలాగే పంచాయతీ నిధులతో ఏర్పాటుచేసిన నాలుగు పంచాయతీల్లో సుమారు రూ.1.70.000 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేశారు. మొత్తం 14 గ్రామపంచాయతీల్లో 4.78.980.04 నిధులతో గ్రామీణ ప్రాంతాల యువకులు సౌకర్యార్థం వ్యాయామం చేసుకునేందుకు ప్రత్యేక పోల్స్ అలాగే వాలీబాల్ కోకో ఆడేందుకు ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేశారు ప్రస్తుతం అవి పనికిరాకుండా పోవడంతో గత ప్రభుత్వం లక్ష్యం నీరుగారడమే కాకుండా ప్రజాధనం దుర్వినియోగం అయినట్టుంది.

# సోమరాజు గూడా సోమేశ్వర శివాలయానికి రథం విరాళం

మర్రిగూడ/గట్టుప్పల్ డిసెంబర్ 14 ప్రభాతవా

అంతంపేట సోమరాజు గూడా గ్రామంలోని ప్రాచీన సోమేశ్వర శివాలయానికి రథం విరాళంగా అందజేయడానికి గార్లపాటి రాములమ్మ - నరసింహారెడ్డిల కుమారుడు గార్లపాటి కృష్ణారెడ్డి ముందుకు రావడం అభినందనీయం. ఆయన ఆర్థిక సహకారంతో దేవాలయానికి రథం చేయించటం జరుగుతోంది. దేవాలయ కమిటీతో పాటు అంతంపేట సోమరాజు గూడా గ్రామ ప్రజలు అందరి తరఫున కృష్ణారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## నేరాలు-దారుణాలు

# ఆటోను ఢీకొన్న ట్రాక్టర్ యువతి మృతి - ఐదుగురికి గాయాలు

మధిర డిసెంబర్ 14 ప్రభాతవార్త



ప్రయాణికులతో వస్తున్న ఆటోను ఇసుక ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ఒక యువతి మృతి చెందగా ఐదుగురికి గాయాలయ్యాయి. ఆదివారం రాత్రి మండల పరిధిలోని ఖాజీపురం గ్రామ సమీపంలో జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణాజిల్లా చెవిటికల్లు గ్రామానికి చెందిన కుటుంబం టాటా మ్యాజిక్ ఆటోలో ఎన్టీఆర్ జిల్లాలోని ఊటుకూరు గ్రామానికి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చి తిరిగి వెళుతున్న సందర్భంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో షేక్ ఆయేషా (17) యువతి తీవ్ర గాయాల పాలు కాగా ఆమెను హుటాహుటిన మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రికి చేరుకున్న క్రమంలోనే యువతీ మృతి చెందినట్లు తెలిసింది. ఆటోలో ప్రయాణిస్తున్న మరో అయిదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద సంఘటనను పరిశీలిస్తే భయానకంగా ఉండడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారితో పాటు ట్రాక్టర్ డ్రైవర్ కూడా ఈ ప్రమాదంలో మృతి చెంది ఉంటారు అన్న రీతిలో రెండు వాహనాలు నుజ్జునుజు కావడం జరిగింది. ఆయేషా మినహా మిగిలిన వారికి స్వల్ప గాయాలే కావడం తో వారికి చికిత్స అందించారు. శుభకార్యానికి పోయి తిరుగు ప్రయాణం లో జరిగిన ఈ ప్రమాదంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. ప్రమాదానికి గురైన వారు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు కావడం వీరు సరిహద్దు రాష్ట్రం తెలంగాణ పరిధిలోని మధిర మీదుగా వేడుక జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోని ఊటుకూరుకు వెళ్లడం ఇక్కడ గమనించాల్సి న విషయం. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే మధిర రూరల్ఎస్సై లక్ష్మీ భార్గవి సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# సరిపడ యూరియా సరఫరా చేయాలి

నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త:

యాసంగి సీజన్ కు సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు, రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. పొలాలు దున్ని కరిగట్లు చేస్తున్నారు. నాట్లు వేసేందుకు నారుమల్లు పోశారు. విత్తనాలను సిద్ధం చేసుకున్నారు. కొందరు రైతులు వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కూలీల కొరత కారణంగా విత్తనాలను వేద జల్లుతున్నారు. శ్రీ వరి సాగుకు ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ పనులు వేగవంతం చేశారు. వచ్చే ఫిబ్రవరి మాసం నుండి యూరియా రైతులకు ఎక్కువ మొత్తంలో అవసరం ఉండనున్నందున ఇప్పటినుంచే కొరత లేకుండా సరిపడ యూరియా అందించాలని రైతులకు కోరుతున్నారు. వానాకాలం సీజన్లో యూరియా కొరతతో నానా అవస్థలు పడ్డారు. తెల్లవారుజామున ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ముందు క్యూలో గంటల తరబడి నిలబడి ఒక యూరియా కట్ట తీసుకొని ఇంటి ముఖం పట్టారు. ఇక యాసంగి సీజన్ లో కూడా ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా ప్రభుత్వము ముందస్తు చర్యలను తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. యూరియా కొరతతో నష్టాలు జరిగే ప్రమాదం ఉన్నందున జాగ్రత్త పడాలంటున్నారు.

# ధనుర్మాస వేడుకలు

నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

:మండలంలోని పలు దేవాలయాలలో ఈనెల 16 నుంచి వచ్చే నెల 16 వరకు ధనుర్మాస వేడుకలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయాలలో ధనుర్మాస వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ప్రతిరోజు సుప్రభాతము, ప్రాత కాలార్చన, విష్ణు సహస్రనామార్చన, గోదాష్టోత్తరము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతిరోజు తిరుప్పావై చదవనున్నారు.

# చర్ల మండల నూతన సర్పంచులను సన్మానించిన పొదెం

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఘన విజయం సాధించి పార్టీ జెండాను ఎగురవేసిన చర్ల మండలం నూతన సర్పంచులను రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఘన సన్మానం నిర్వహించారు. ఆదివారం భద్రాచలంలోని వీరయ్య క్యాంప్ కార్యాలయానికి చర్ల మండలం నూతన సర్పంచులు మర్యాదపూర్వకంగా విచ్చేసి శాలువాతో సన్మానించారు .ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో గెలుపు సాధించిన సర్పంచులు ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షి ంచారు. చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన



ఆదరణ పార్టీ శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం

# నూతన సర్పంచ్, వార్డ్ మెంబర్‌లను సన్మానించిన ప్రజలు

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయదుందుభి మోగించిన సర్పంచ్ పూనెం కృష్ణ , 1వ వార్డు మెంబర్ చెంచు సుబ్బారావు,2వ వార్డ్ మెంబర్ బంబోతుల రాజీవ్, 3వ వార్డ్ మెంబర్ బొంత రమణ, 10వ వార్డ్ మెంబర్ నిట్టా రాజు, వారిని భారీ మెజారిటీతో గెలిపించుకున్నటువంటి ముదిరాజ్ బజార్ ప్రజలు ఘనంగా శాలువాలతో సన్మానించారు.ప్రమాణ స్వీకారం అనంతరం కాలనీలో ఉన్నటువంటి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి , సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో. టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ , మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య



కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, బ్లక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతిష్ ,సీనియర్ నాయకులు దొడ్డిపట్ల సత్య లింగం, చింతాడి చిట్టిబాబు, నర్ర రాము, భీమవరపు వెంకటరెడ్డి, భద్రాచలం హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల కృష్ణారెడ్డి, రాగం సుధాకర్ ,దొనకొండ ప్రసన్న, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం



జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# నమూనా పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**- కే ఎల్ యు యూనివర్సిటీ లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మెయిన్స్ నీట్ మోడల్ పరీక్ష**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

పోటీ పరీక్షలకు ముందు అవకాశం ఉన్న మేరకు నమూనా పరీక్షలలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు అనుభవంతో పాటు పరీక్ష భయం పోయే అవకాశాలు ఉంటాయని కేఎల్ యు యూనివర్సిటీ రీజినల్ మేనేజర్ కే వెంకటేశ్వరరావు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబులు అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో కే ఎల్ యు యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ నీట్ మోడల్ పరీక్షలను నిర్వహించారు. ముందుగా మోడల్ పరీక్ష పత్రాలను వెంకటేశ్వరరావు మాగంటి రమేష్ బాబులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ పరీక్ష సమయంలో విద్యార్థులకు వ్యతిరేయే అనేక రకాల భయాలను అనుమానాలను ఈ నమూనా పరీక్షల ద్వారా పరిష్కరించుకోవచ్చుని అన్నారు. వీరేనా మేరకు నమూనా పరీక్షల పాల్గొనడం ద్వార నిర్దిష్ట




సమయంలో పరీక్షలు పూర్తి చేయటం అంతేకాకుండా ఒత్తిడిని జయించటం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం కే ఎల్ యు యూనివర్సిటీ ఆధ్వర్యంలో మెయిన్స్ నీట్ మోడల్ పరీక్షలు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆవరణలో నిర్వహించడం ఆనవైతిగా వస్తుందని తెలిపారు. ఈ నమూనా పరీక్షల్లో పాల్గొన్న ఎంతోమంది విద్యార్థులు మెయిన్స్ నీటిలో అర్హత సాధించారని గుర్తు చేశారు. వచ్చే నెలలో జరగనున్న మెయిన్స్ పోటీ పరీక్షలకు విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. కేఎల్ యూ విజయవాడ హైదరాబాద్ యూనివర్సిటీకి సంబంధించిన నమూనా పరీక్షలు ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు ఈ కార్యక్రమంలో కె ఎల్ యు యూనివర్సిటీ మేనేజర్ గోపాల సాయి కృష్ణ విద్యాసంస్థల అధ్యాపకులు బషీర్ తో పాటు అధ్యాపకుల బృందం సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**చర్ల ప్రభాతవార్త** : చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 197677 మరియు 197778 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం చర్ల ఉన్నత పాఠశాలలో 49 సంవత్సరాల తర్వాత కలవడం జరిగింది.50 మంది పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరయి, ఆ రోజులలో పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను పంచుకుంటూ, గురువులను వారి సేవలను స్మరించుకొన్నారు. అదే విధముగా స్వర్గస్తులైన మాస్టార్లకు, క్లాస్మెట్స్ కు శ్రద్ధాంజలి ఘటించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆట పాటలతో అహ్లాదకర వాతావరణంలో గడిపి బరువైన హృదయాలతొ ఆత్మీయ వీడ్కోలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమాన్ని జవ్వాది వేంకటేశ్వర బాబు, మర్ల ప్రసాద్




మాస్టార్, చింతలపూడి నరసింహారావు, బండారు రామకృష్ణ, దొడ్డా ప్రభుదాస్, షేక్ అజీజ్ లు నిర్వహించారు.




# జిల్లాకు మాస్టర్ టీమ్ ఛాంపియన్ షిప్, మహిళల జూనియర్ ఛాంపియన్ షిప్ కైవసం

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



ఈ నెల ఖమ్మం లో 13 , 14 వ తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ పోటిల్లో భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కు మాస్టర్ టీమ్ ఛాంపియన్ షిప్ వ ం రి య ౕ ు జూ ని య ౕ ం ర్ మహిళల టీమ్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకొని వాటి వివరాలు విలేఖర్లు కు వెల్లడించటం జరిగింది.59 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 1 లో జె. రామకృష్ణ కాంస్య పతకం, 66 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 1 లో డాక్టర్ జి. శివరామ కృష్ణ రజిత పతకం,66 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 1 లో కోమండ్ల వేణు కాంస్య పతకం,66 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 2 లో పొట్లపల్లి రామ క్రిష్ణ కాంస్య పతకం,66 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 2 లో వి. ధనయ్య రజిత పతకం,74 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 2 లో ఎం.వి. క్రిష్ణాజి రజిత పతకం,74 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 2 లో కిలారి భవాని శంకర్ కాంస్య పతకం,74 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 4 లో కి డి.వి శంకర్ రావు స్వర్ణ పతకం,74 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 1 లో తీ. సామ్రాట్ రజిత పతకం,74 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 1 లో కే.మహేష్ కాంస్య పతకం,83కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 2 లో శేషు రజిత పతకం,83కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 1 లో రాజేష్ స్వర్ణ పతకం,83కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 1 లో ఎన్. మాన్ సింగ్ కాంస్య పతకం,83కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 4 లో ఎండీ అబ్బాస్ స్వర్ణ పతకం,93కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 1లో ఎస్. విజయరాజు రజిత పతకం,93కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 2లో కే. రవీందర్ రెడ్డి స్వర్ణ పతకం,105 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 1లో నాగరాజు స్వర్ణ పతకం,105 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 1లో భోగాల వీరా రెడ్డి కాంస్యం పతకం, 120 కిలోల విభాగం లో మాస్టర్ కేటగిరీ 2లో మేదరమెట్ల రంగారావు స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. అదేవిధంగా మహిళల టీమ్ ఛాంపియన్ షిప్ వివరాలు 53 కిలోల విభాగం లో సబ్ జూనియర్ కేటగిరీ లో సంకీర్తన రజిత పతకం,69 కిలోల విభాగం లో సబ్ జూనియర్ కేటగిరీ లో నజ్మీన్ స్వర్ణ పతకం,69 కిలోల విభాగం లో సబ్ జూనియర్ కేటగిరీ లో డి. మేఘనా చౌదరి రజిత పతకం,76 కిలోల విభాగం లో సబ్ జూనియర్ కేటగిరీ లో మామిడి భూమిక స్వర్ణ పతకం దక్కించుకున్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. మల్లేష్, జిల్లా జనరల్ సెక్రటరీ జి.వి. రామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కిలారి భవాని శంకర్,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివ రామకృష్ణ ప్రసాద్,కోశాధికారి ఎం. వి.కృష్ణా జి, తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ సరళి పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి

**చుంచుపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**





రెండవ విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా చుంచుపల్లి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను ఆయన సమీక్షి ంచారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో, నిబంధనల ప్రకారం పోలింగ్ కొనసాగించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

## ఓటు వేసిన ఎమ్మెల్యే...

**చుంచుపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

జిల్లాలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో ఏడవ వార్డు బూతు లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలతో కలిసి క్యూ లో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.



## రేపు ఉమ్మడి జిల్లాల బాక్సింగ్ టీమ్స్ ఎంపిక

**- బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్**


**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**



ఈనెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు హైదరాబాద్ లోని షేక్ పేట్ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర సీనియర్స్ పురుషుల, మహిళల పోటీలలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సీనియర్స్ పురుషుల, మహిళల బాక్సింగ్ టీమ్ లను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్, న్యాయవాది యెర్రా కామేష్ తెలిపారు. ఆదివారం జిల్లా బాక్సింగ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కామేష్ మాట్లాడుతూ... తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సీనియర్ పురుషులు 47కేజీల నుండి 90ప్లస్ కేజీల వరకు 10 విభాగాల్లో, మహిళల 45 కేజీల నుండి 80ప్లస్ కేజీల వరకు 9 విభాగాల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున అర్హత కలిగిన బాక్సర్లు ఈనెల 16వ తేదీన ఉదయం 8గంటల లోపు కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో రెండు జిల్లాల బాక్సింగ్ క్రీడాకారులు వయస్సు నిర్ధారణ ధ్రువపత్రం తీసుకుని హాజరు కావాల్సిందిగా కోరారు. పూర్తి వివరాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్ 9885442131, ఖమ్మం జిల్లా వివరాలకు మాలోత్ రాజా 9949083202 కు సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో రవికుమార్, గజ్జల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

**కొత్తగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**





సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. టీఎక్స్ హాస్పిటల్ ,హైదరాబాద్ వైద్య నిపుణులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 169 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్డియాలజీ :55, గ్యాస్ట్రోఎంట్రాలజీ :22, న్యూరాలజీ:67, యూరాలజీ : 17, నెఫ్రాలజీ:08 కలిపి మొత్తం 169 మంది వైద్య సేవలు పొందారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంకొండ భద్రయ్య మృతదేహం వద్ద కాంగ్రెస్ నేతలు నివాళి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**



మండల కేంద్రమైన జూలూరుపాడు గ్రామానికి చెందిన రైతు బెల్లంకొండ భద్రయ్య ఆదివారం కన్నుమూశారు. ఆయన భౌతికకాయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వనేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, ఎల్లంకి పుల్లయ్య, సాయిల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, చెరుకుమళ్ల రాము, నాగేశ్వరరావు పలువురు పాల్గొని నివాళులర్పించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల పరిశీలన...

**కొత్తగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**




రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఆదివారం అనుబాక, తిరుమలకుంట, రెడ్డిగూడెం, వినాయకపురం గ్రామపంచాయతీల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పించిన వసతులు, పోలింగ్ సిబ్బంది నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలింగ్ ప్రశాంతంగా నిర్వహిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అర్హుడైన ఓటరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు భద్రతతో తరలించాలని అధికారులను ఆదేశించారు.




## బాతుల పెంపకాన్ని పరిశీలించిన కలెక్టర్

**కొత్తగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**



జిల్లాలోని అశ్వరావుపేట మండలంలో పంచాయతీ ఎన్నికల పరిశీలనలో భాగంగా పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గమధ్యంలో పొలాల వద్ద బాతులను మేపుతున్న కాపరి వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా బాతుల పెంపకం విధానం, వాటికి అందిస్తున్న ఆహారం, సంరక్షణ పద్ధతులు, వ్యాధుల నివారణ, మార్కెట్‌లో లభించే ధరలు, ఆదాయ సాధన అవకాశాలపై ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాతుల పెంపకం తక్కువ ఖర్చుతో నిర్వహించగల ఉపాధి కార్యక్రమమని, రైతులు, పశుపాలకులకు అదనపు ఆదాయ వనరుగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.



# పోలింగ్ ప్రశాంతం...

## - ఏడు మండలాల్లో 74.39 శాతం పోలింగ్

## - పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీలు

**కొత్తగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం నిర్వహించిన రెండవ విడత ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, ఈ ప్రాంత ప్రజలు ఒక పండుగ వాతావరణం పల్లెల్లో వెదజల్లింది. జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికలు, కట్టుదిట్టమైన భద్రత, సమర్థవంతమైన నిర్వహణతో ఎన్నికలను సజావుగా నిర్వహించడం జరిగింది. ఈ రెండవ విడత ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా మొత్తం 1,96,395 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,62,323 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫలితంగా మొత్తం పోలింగ్ శాతం 74.39 శాతంగా నమోదైంది. ఇది ప్రజల్లో ఎన్నికల పట్ల ఉన్న అవగాహన, ఆసక్తిని స్పష్టంగా కనబడుతుంది. పురుష ఓటర్లు 80,037 మంది, కాగామహిళా ఓటర్లు 82,284 మంది, ఇతరులు ఇద్దరు ఉన్నారు. మహిళా ఓటర్లు పురుషుల కంటే స్వల్పంగా ఎక్కువ సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం గమనార్హం. ఇది జిల్లాలో మహిళల రాజకీయ చైతన్యం పెరిగింది అనుకోవచ్చు. ఈ ఎన్నికలు మండలాల వారీగా పోలింగ్ శాతాలను పరిశీలిస్తే, చాలా మండలాల్లో 85 శాతం పైగా ఓటింగ్ నమోదు కావడం విశేషం. అన్నపురెడ్డిపల్లి మండలలో 85. శాతం , అశ్వరావుపేట మండలలో 87.86 శాతం, చంద్రుగొండ మండలలో 85.93 శాతం, చుంచుపల్లి మండలలో 66.19 శాతం, దమ్మపేట మండలం: 85.73 శాతం, ములకలపల్లి మండలలో 86.59 శాతం, పాల్వంచ మండలలో: 86.58 శాతం, ఓట్లు నమోదు అయినవి. అశ్వరావుపేట మండలం అత్యధికంగా 87.85 శాతం పోలింగ్ నమోదు చేసుకోగా, చుంచుపల్లి మండలంలో పోలింగ్ శాతం 66.19గా నమోదైంది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల భారీ రద్దీగా కనిపించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేయడానికి వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దివ్యాంగుల కోసం ర్యాంపులు, వృద్ధుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం పట్ల జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపారు. కొన్నిచోట్ల యువత తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోవడం ఎన్నికల ఉత్సాహాన్ని మరింత పెంచింది.

### - పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీలు

ఎన్నికల నిర్వహణలో సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... "రెండవ విడత ఎన్నికలు పూర్తిగా ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగిశాయని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏడు మండలాల్లో మండలాల వారీగా అధిక ఓట్లు పోలింగ్ నమోదు కావడం ప్రజాస్వామ్యానికి మంచి సంకేతం" అని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### - ఏడు మండలాల్లో 74.39 శాతం పోలింగ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మధ్యాహ్నం 1.00 గంటల వరకు జిల్లాలో మొత్తం 1,96,395 మంది ఓటర్లు ఉండగా, 1,13,064 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అన్నపురెడ్డిపల్లి 85.26 శాతం, అశ్వరావుపేట 75.09 శాతం, చంద్రుగొండ 85.79 శాతం, చుంచుపల్లి 54.39 శాతం, దమ్మపేట 84.27 శాతం, ములకలపల్లి 74.26 శాతం, పాల్వంచ 69.62 శాతం కలిపి మొత్తం 74.39 శాతం పోలింగ్ నమోదైంది.




# నూకల తండ్రి మరణం పట్ల సంతాపం తెలిపిన చైర్మన్ కొత్వాల



**పాల్వంచ టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు తండ్రి నూకల సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం పాల్వంచ పట్టణ పరిధిలోని కాంటాక్ట్స్ కాలనీలో నూకల స్వగృహంలో మృతదేహానికి రాష్ట్ర మార్కెట్ మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఆయన



కుమారుడు రంగారావు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు సంతాపం సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు, డిష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో సర్పంచ్‌లు వీరే...

## - పోలింగ్ ప్రశాంతం

## - బిఆర్ఎస్ కైవసం చేసుకున్న స్థానాలు - 3

## - కాంగ్రెస్ కైవసం చేసుకున్న స్థానాలు - 6

## - స్వతంత్ర కైవసం చేసుకున్న స్థానాలు - 1

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**












తెలంగాణలో గ్రామపంచాయతీల రెండో దశ ఎన్నికల పోలింగ్ ఆదివారం(డిసెంబర్ 14)న జరిగింది. అన్నపురెడ్డిపల్లి మండలంలోని పది గ్రామపంచాయతీలల్లో గుంపెన గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి దారబోయిన నర్సమ్మ, ఊటుపల్లి(జానకిపురం)గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వాడె వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 98 వార్డులకు గుంపెన గ్రామపంచాయతీలో 10 వార్డులు, నర్సాపురం గ్రామ పంచాయతీలోని 2 వార్డులు, ఊటుపల్లిలోని 6 వార్డులు, అబ్బుగూడెంలోని 1 వార్డు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రసవత్తరంగా కొనసాగిన ఎన్నికల్లో అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా 14878 ఓటర్లకు 12685 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా 85.26 శాతం పోలింగ్ పూర్తయింది. అన్నపురెడ్డిపల్లి మండలంలోని పది గ్రామ పంచాయతీల సర్పంచ్ లు వీరే...

# మండల వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల హవా

## - రెండో స్థానంలో నిలిచిన బిఆర్ఎస్

## - సత్తా చాటుకున్న సిపిఐ

## - అభ్యర్థుల గెలుపుతో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న కార్యకర్తలు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ముందంజలో నిలువగా బిఆర్ఎస్ కూటమి బలపరిచిన అభ్యర్థులు ఆశించిన స్థాయిలో ఫలితం సాధించలేదు. చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఉన్న 14 గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే రెండు గ్రామపంచాయతీలు బెండలపాడు, మంగయ్య బంజర, ఏకగ్రీవం అయ్యాయి. మద్దుకూరు గ్రామంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై బిఆర్ఎస్ కూటమి అభ్యర్థి కొడియం కృష్ణవేణి 570 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రావికంపాడులో కూటమి అభ్యర్థిపై కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి భుక్య సరిత 375 ఓట్లతో గెలుపొందారు. గానుగపాడు లో కూటమి అభ్యర్థి పై కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కుంజా వెంకటేశ్వర్లు 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దామరచర్ల గ్రామంలో బిఆర్ఎస్ కూటమి అభ్యర్థిపై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోతిన్ని సావిత్రి 445 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గుర్రాయిగూడెం గ్రామంలో సిపిఎం అభ్యర్థి పై కూటమి అభ్యర్థి పద్దం రమేష్ 25 ఓట్లతో గెలుపొందారు. రేపల్లెవాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇర్పా స్రవంతి 60 ఓట్లతో గెలుపొందారు. వెంకటాయ తండా లో కూటమి అభ్యర్థిపై కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మాలోత్ పద్మ 300 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సీతాయిగూడెం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై సిపిఐ పార్టీ బలపరిచిన పిట్టల రామ లక్ష్మయ్య 12 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తుంగారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై














బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుగులోతు ప్రవీణ్ ప్రకాష్ నాయక్ (కిట్టు) 135 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చంద్రుగొండలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పై కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఇస్లావత్ రుక్మిణి 513 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పోకలగూడెం లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి పై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుగులోతు బాబు నాయక్ 114 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తిప్పనపల్లిలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ధరావత్ రామారావు 280 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అభ్యర్థుల గెలుపుతో ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు, బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గెలుపొందిన ధ్రువీకరణ పత్రం అందజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్షి ్మ చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ భారీ బందోబస్తు నిర్వహించారు.

# ముదిగొండ మండలంలో కాంగ్రెస్ ప్రభంజనం

**- గ్రామపంచాయతీ ఎన్నికల్లో 16 గ్రామాల్లో కాంగ్రెస్ జెండా**

**- సిపిఎం ఏడు గ్రామపంచాయతీలలో గెలుపొందగా బిఆర్ఎస్ రెండు గ్రామపంచాయతీలో గెలుపొందింది**

ముదిగొండ ప్రభాతవార్త :





ముదిగొండ మండలంలో జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. మొత్తం 25 గ్రామపంచాయతీలకు పోలింగ్ జరగగా, కాంగ్రెస్ పార్టీ 16 గ్రామపంచాయతీలను కైవసం చేసుకుని మండల రాజకీయాల్లో ముందంజలో నిలిచింది. వల్లభి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీకి ఏకగ్రీవంగా దక్కడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీపీఎం 7 గ్రామపంచాయతీల్లో విజయం సాధించగా, బీఆర్ఎస్ 2 గ్రామపంచాయతీల్లో మాత్రమే గెలుపొందింది. ఎన్నికల సంఘం విడుదల చేసిన ఫలితాల ప్రకారం ముదిగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ తరఫున చెరుకుపల్లి జగన్నాథం (మేడేపల్లి), కందుల బాలచందర్ (వెంకటాపురం), పెరుమళ్ళపల్లి శ్రీను (గోకినేపల్లి), తోట వెంకటేశ్వర్లు (కట్టకూరు), ఉప్పునూరి నాగమణి (మాధాపురం), ఎరకల భారతమ్మ (యడవల్లి), పసుపులేటి నాసరయ్య (సువర్ణాపురం), పోకల లక్ష్మి మ్మ (ఖానాపురం), వడ్డె మాధవరావు (పమ్మి), పండ్రకోల మేరీ (వనంవారికృష్ణాపురం), లంజపల్లి మమత (ముత్తారం), పందిరి అంజయ్య (కమలాపురం), మల్లెల రామారావు (గంధసిరి), తేజావత్ సంధ్యానాయక్ (బాణాపురం), కోలేటి పావని (మల్లారం), లంకెల కొట్టిరెడ్డి (పెద్దమండవ)లు సర్పంచ్‌లుగా గెలుపొందారు. అదేవిధంగా వల్లభి గ్రామపంచాయతీలో బిచ్చాల బిక్షం కాంగ్రెస్ పార్టీ తరఫున ఏకగ్రీవంగా ఎన్నికై ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ ఎన్నికల్లో సీపీఎం తరఫున కట్టకూరు ఉపేందర్ (ముదిగొండ), గుండాల స్వామి (యడవల్లిలక్ష్మి మ్మపురం), సామినేని రాంబాబు (చిరుమర్రి), కోలేటి వెంకటేశ్వర్లు (మల్లన్నపాలెం), పోకపోతుల భద్రమ్మ (అమ్మపేట), బాజా కవిత (వల్లాపురం)లతో పాటు మరో గ్రామంలో విజయం సాధించగా, బీఆర్ఎస్ తరఫున ఎండీ సలీమా (న్యూలక్ష్మి మ్మపురం), పాము స్వర్ణలత (పండ్రేగుపల్లి)లు గెలుపొందారు. ముదిగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో నిలిచి ప్రజల మద్దతును పొందిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కూనంనేని ఇలాకాలో ఎర్రదండు విజయ ఢంకా

**- రెండు మండలాల్లో భారీగా సర్పంచ్ స్థానాలు కైవసం**

**- వార్డుల్లోనూ కొనసాగిన విజయ పరంపర**

కొత్తగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

కూనంనేని సాంబశివరావు ఇలాకాలో ఎర్రదండు విజయఢంగా మోగించింది. గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని చుంచుపల్లి, పాల్వంచ మండలాల్లో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయితీ సర్పంచ్గా శాంతిశ్రీ ఏకగ్రీవంగా కాగా, 4 ఇంక్లైన్ సర్పంచ్గా అజ్మీరా సింధు, బాబుక్యాంపు సర్పంచ్ నూనావత్ కుమారి, గౌతంపూర్ సర్పంచ్గా నపావత్ కళ్యాణి., పెనుబల్లి సర్పంచ్గా రెడ్డి సుజాత, పెనగడప సర్పంచ్గా కారం సీతారాములు, రామాంజనేయ కాలనీ సర్పంచ్ గా తాగోరి సరిత, ప్రశాంతినగర్సర్పంచ్గా వాడే రాములు సమీప అభ్యర్థులుపై భారీ విజయం సాధించారు. అదే విధంగా పాల్వంచ మండలంలో 4 నర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా రేగులుగూడెం సర్పంచ్గా కుర్సం రాములు, మందెరకలపాడు సర్పంచ్గా బాణోత్ లక్ష్మీ మ్మ, కారెగట్టు సర్పంచ్గా వట్టం బాబూరావు, పునుకుల నర్పంచ్గా వజ్జా కృష్ణవేణి, ప్రబాత్ నగర్ సర్పంచ్గా బోజన్ నిషారాణి, లక్ష్మీ మ్మ దేవివల్లి ఎస్ సర్పంచ్గా భూక్యా మంజుల, నాగారం కాలనీ సర్పంచ్ తేజావత్ వినోద్ కుమార్, దంతెలబోర ఎస్సి కాలనీ నర్పంచ్ గా సోదె వెంకట రమణలు 9 స్థానాల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో పెద్దఎత్తున సంబురాలు జరుగుతున్నాయి. సిపిఐ శ్రేణులు ఎర్రజెండాలతో ర్యాలీలు నిర్వహించారు.

**- ప్రత్యర్థులకు చుక్కలు చూపించిన ఎర్రసైన్యం :**

గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న అనూహ్య పరిణామాలతో ఒంటరి పోరుకు సిద్ధపడ్డ సిపిఐ అవాకులు చెవాకులు పేలిన వారికి చుక్కలు చూపించింది. పోటీ చేసిన ప్రతీ స్థానంలో అగ్రభాగన నిలిచింది. డబ్బు, మధ్యం ఎరవేసి ఓటర్లను ప్రలోబాలకు గురిచేసేందుకు ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు వన్నినా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు సారధ్యం, జిల్లా కార్యదర్శి ఎన్కే సాబీర్ పాషా నేతృత్వంలో నియోజకర్గంలో తిరుగులేని శక్తిగా నిలిచింది. కమ్యూనిస్టులదేముందిలే అంటూ నోళ్లు పారేసుకున్న వారి నోళ్లు వెల్లబెట్టేలా దిమ్మతిరిగే సమాధానం చెప్పింది.

# వార్డు నెంబర్ 7లో 200 మెజారిటీతో ఆత్మకూరి ఉదయలక్ష్మి ఘన విజయం

**- సర్పంచ్ మెజారిటీలో కీలక పాత్ర పోషించిన ఏడో వార్డు**



**ముదిగొండ ప్రభాతవార్త :** రెండో విడత సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆదివారం జరిగిన పోలింగ్‌లో బాణాపురం గ్రామంలో రాజకీయ వాతావరణం హోరెత్తింది. మొత్తం 12 వార్డులు ఉన్న బాణాపురం గ్రామంలో ఏడో వార్డు అత్యంత కీలకంగా మారింది. ఏడో వార్డు నుంచి పోటీ చేసిన ఆత్మకూరి ఉదయలక్ష్మి మ్మ ఉపేందర్ 200 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందుతూ రాజకీయంగా బలమైన సందేశాన్ని ఇచ్చారు. వార్డు నెంబర్ స్థాయిలో మాత్రమే కాకుండా, ఈ మెజారిటీ సర్పంచ్ అభ్యర్థి తేజావత్ సంధ్యానాయక్ గెలుపులో కూడా నిర్ణాయక పాత్ర పోషించింది. ఏడో వార్డులో ఆత్మకూరి ఉదయలక్ష్మి మ్మ ఉపేందర్ గెలుపు వెనుక వార్డు స్థాయి రాజకీయ అవగాహన, క్షేత్రస్థాయి కష్టపడటం, ఇంటింటి ప్రచారం కీలకంగా నిలిచాయి. ముఖ్యంగా వార్డు నెంబర్ రాజకీయాన్ని బాగా అర్థం చేసుకుని, నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగడం ఈ భారీ మెజారిటీకి ప్రధాన కారణంగా మారింది. ఈ గెలుపుతో ఏడో వార్డు బాణాపురం గ్రామ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును పొందగా, సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థికి బలమైన ఆధిక్యం లభించిందని నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డిసిపి

నల్లబెల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



ఆదివారం జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల సందర్భం గా మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ ఐపీఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం స్థానిక పోలీసులకు వివిధ సూచనలు చేశారు. మండల ప్రజలు ఎన్నికల అధికారులతో పాటు పోలీస్ సిబ్బందికి సహకరించి ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. వీరి వెంట నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, గ్రామీణ సీఐ సాయి రమణ, స్థానిక ఎస్సై వి. గోవర్ధన్‌తో పాటు వివిధ పోలీస్ స్టేషన్‌లకు సంబంధించిన ఎస్సైలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# బానోతు కొండాను సన్మానించిన శాంతి నిలయం సిబ్బంది

**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రం గ్రామ పంచాయతీ ఎన్నికలలో



సర్పంచ్ అభ్యర్థి బానోతు జ్యోతి, మరియు 10 వార్డు నెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించిన బోనకల్ గ్రామ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలుపుతూ.... ఉప సర్పంచ్ గా ఎన్నికైన బానోతు కొండాను శాంతి నిలయం సిబ్బంది ఆదివారం సన్మానించారు. .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎంతో అనుభవం ఉన్న బానోత్ కొండ రాబోయే రోజుల్లో బోనకల్ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కొండ మాట్లాడుతూ... ప్రజలు ఎంతో ప్రేమ విమానాలతో మమ్ములను గెలిపించాలని వారి అభిమానం మరువలేనిదని గ్రామ అభివృద్ధి కొరకు సాయి శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# స్కూల్ ఎక్సెలెన్స్ పురస్కారం అందుకున్న షైన్ హై స్కూల్..

బోనకల్, ప్రభాతవార్త:




స్థానిక షైన్ హై స్కూల్ హైదరాబాద్ హైటెక్స్ లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ నిర్వహించిన ఆరవ జాతీయ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో 2025 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా, ప్రిన్సిపాల్ శ్వేత స్కూల్ ఎక్సెలెన్స్ అవార్డు అందుకున్నారు. విద్యార్థుల విద్య పట్ల అంకిత భావం తో పనిచేస్తున్నందుకు గాను, పాఠశాల లో విద్యార్థులకు పలు విద్య వనరులతో విద్య అందిస్తున్నందుకు గాను, పిల్లలకు సృజనత్మక విద్య అందిస్తున్నందుకు గాను ఈ పురస్కారం లభించింది... ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకున్నందుకు చాలా సంతోషం గా ఉందని, ఈ అవార్డ్స్ అందచేసిన బ్రెయిన్ ఫీడ్ సంస్థకు ధన్యవాదములు తెలిపారు.... ఈ పురస్కారం అందుకున్నందుకు పాఠశాల డైరెక్టర్ లాల్ మహమ్మద్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పలు పాఠశాలల కరెస్పాండంట్ లు అభినందనలు తెలిపారు...

# గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతా

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వూర వెంకటేశ్వర్ రావు దూసుకుపోతున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించి తమ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి దిశగా గ్రామాన్ని పయణించుటకు కృషి చేస్తామని వాగ్దానం చేస్తున్నారు. తనకు కేటాయించిన 'కత్తెర' గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటరులను వేడుకున్నారు. అధికారం ఉన్నా, లేకున్నా మీతోనే నేనున్నా అని సర్పంచ్ అభ్యర్థి వూర వెంకటేశ్వర్ రావు కోరారు. సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించుటకు కృషి

# పాపకొల్లు పంచాయతీ పోరు... హోరాహోరు..

- కాంగ్రెస్ మద్దతుతో రంగంలో ఇద్దరు అభ్యర్థులు..
- బిజెపి ఒకరు, స్వతంత్ర అభ్యర్థి మరొకరు..
- మేజర్ పంచాయతీ కైవసం కోసం తీవ్ర పోటీ..
- ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా తంటాలు




**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**

మండలంలోని మొత్తం 24 గ్రామపంచాయతీల్లో మేజర్ గ్రామ పంచాయతీ పాపకొల్లు గ్రామం. ఈ గ్రామపంచాయతీ పరిధిలో పాపకొల్లు, పుట్టకోట, బచ్చల కోయగూడెం శివారు గ్రామాలను కలుపుకొని మొత్తం 3025 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు1537 మంది, 1488 మహిళా ఓటర్లు ఉన్నారు. మండలంలో అత్యధిక ఓటర్లు ఉన్న గ్రామపంచాయతీ పాపకొల్లు గ్రామం. తొలినుంచి పాపకొల్లు గ్రామపంచాయతీ రాజకీయ చైతన్యం కలిగిన గ్రామంగా పేరు ఉంది. ఈ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి రెండు వర్గాలు రాజకీయంలో క్రియాశీలకంగా పనిచేస్తుంటాయి. దీంతోపాటు బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, బిజెపి పార్టీలు కూడా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నాయి. దీని కారణంగానే ప్రతి ఎన్నికల వేళ రాజకీయం వాడి వేడిగా మారుతూ ఉంటది. ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సైతం నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో కాంగ్రెస్ పార్టీ తరపున బాదావత్ రాంబాబు, అజ్మీరా రాంబాబు ఇద్దరు అభ్యర్థులు సర్పంచ్ పదవి కోసం పోటీ పడుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్న అభ్యర్థిని నేనంటే నేనే అంటూ ఇరువురు ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ బరిలో ఉన్న బానోతు స్వాతికి బిజెపి మద్దతు ఉండగా, మరో స్వతంత్ర అభ్యర్థి భూక్యా సుజాత కూడా పోటీలో ఉన్నారు.









మేజర్ గ్రామపంచాయతీ పాపకొల్లు గ్రామ సర్పంచ్ పదవిని కైవసం చేసుకునేందుకు అభ్యర్థులు నానాతంటాలు పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు రాజకీయ సమాలోచనలతో వారికి అనుకూలం ఉన్న అభ్యర్థులకు సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం పార్టీలు మద్దతుగా నిలిచాయి. వీరితోపాటు 12 వార్డుల్లో పలు పార్టీల మద్దతుతో అభ్యర్థులు పోటీ పడుతున్నారు. విజయమే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థులతో పాటు, వార్డు అభ్యర్థులు కూడా ఎవరికి వారే ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నామినేషన్ ఉపసంహరణ నాటి నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులు రాత్రి పగలు తేడా లేకుండా ఓటర్లను కలిసేందుకు ప్రచారాలను ముమ్మరంగా చేస్తున్నారు.

గ్రామంలో అత్యధిక ఓట్లు ఉండటం, వార్డుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండడం, రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం కావడంతో గ్రామంలో ప్రచారాలు హోరెత్తిస్తున్నాయి. ప్రచారంతోపాటు ఓటర్లను ఆకట్టుకునే పనిలో పనిగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న ప్రాంతాల్లో మందు, విందు పార్టీలు జోరుగా సాగుతున్నాయి. కొందరు అభ్యర్థులు ఖర్చును కూడా లెక్కచేయకుండా గెలుపు కోసం కష్టపడుతున్నారు. మొత్తం మీద మండలంలో పాపకొల్లు మేజర్ గ్రామపంచాయతీని కైవసం చేసుకునేందుకు మద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీలు, నాయకులు, కార్యకర్తలు హోరాహోరుగా రాజకీయ పోరాటం చేస్తున్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ దమ్మపేట, అశ్వరావుపేట మండలాల్లోని అచ్చుతాపురం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి కల్పించిన వసతులను సమగ్రంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియలో అత్యంత కీలకమైన అంశమైన బ్యాలెట్ పేపర్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు సక్రమంగా ముద్రించబడి ఉన్నాయా, అభ్యర్థుల పేర్లు, చిహ్నాలు స్పష్టంగా ఉన్నాయా, బ్యాలెట్ పేపర్ల సంఖ్య సరిపోతుందా అనే అంశాలను ఆయన జాగ్రత్తగా తనిఖీ చేశారు. బ్యాలెట్ పేపర్ల భద్రత, సరైన పంపిణీ, వినియోగానంతరం వాటిని సీల్ చేసి భద్రపరచే విధానాలపై పోలింగ్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే పోలింగ్ ప్రారంభం నుండి ముగింపు వరకు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను అత్యంత భద్రతతో కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని, ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లందరికీ ఓటు హక్కు వినియోగించే అవకాశం కల్పించేలా క్యూల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని, వృద్ధులు, దివ్యాంగులు, మహిళా ఓటర్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఖమ్మంలో వెలసిన శ్రీరంగనాథుడు

- గజవాహనంపై వచ్చి కొలువుదీరిన స్వామి
- రంగనాయక గుట్టపై చారిత్రక అనమనలు

**ఖమ్మంకల్చరల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలో రంగనాయకుల గుట్ట పై కొలువైన స్వయంభు లక్ష్మీ రంగనాథస్వామి దేవాల యం అత్యంత పురాతన, ప్రాచీన ఆలయం. ˇశయన రూపంలో “ఆదిశేషుడిపై భక్తులకు అనుగ్రహిస్తున్న శ్రీరంగనాథ క్షేత్రమిది. ఇదే శ్రీ మహావిష్ణువు స్వయంభుగా వెలియడం ఇక్కడి విశేషం. ఖివిష్ణుమూర్తి నాభిలోం పెరిగిన కమలం నుంచి పుట్టిన బ్రహ్మ సృష్టి బాధ్యత స్వీకరించినపుడు తనతో పాటు నిత్యం ఉండమని శ్రీమహావిష్ణుని కోరడం, అప్పుడు విష్ణువు పాలకడలిలో శేషతల్పంపై పడుకున్న తన విగ్రహాన్ని బ్రహ్మకు ఇచ్చాడని ప్రతీతి. ఇదే దేవుని మొదటి విగ్రహం. ఆ విగ్రహం శ్రీరంగనాథా “ లనిది కావడం విశేషం. ఆ శ్రీరంగనాథుడి ని ఆరాధిస్తూ సృష్టి పూర్తి చేసిన బ్రహ్మ ఆ విగ్రహాన్ని సూరం డికి ఇచ్చాడు.



సూర్యుడు తన కొడుకైన మనువుకు, మనువు తన కొడుకైన ఇక్ష్వాకువుకు ఇచ్చాడు. అలా అదే వంశంలో పుట్టిన శ్రీరాముడు తన ఇలవేల్పు అయిన శ్రీరంగనాథ విగ్రహన్ని ఆరాధించ డు. ఆ పై విభీషణుడు అడిగితే రాముడు తమ ఇలవేల్పు అయిన శ్రీరంగనాథ విగ్రహాన్ని కానుకగా ఇచ్చాడు. కాగా లంకకు తీసుకెళ్ళే దారిలో విభీషణుడు స్నాన సంధ్యాధులు చేయుటకు కావేరి తీరాన ఇసుక దిబ్బపై విగ్రహాన్ని ఉంచాడు. కావేరి తీర నిర్మల వాతావరణానికి పరవశించిన శ్రీరంగనాథుడ ల తానిచటనే స్థిరనివాసం ఏర్పార్చుకుంటానని, రాత్రి సమయన ఇచటికి వచ్చి ఆరాధింపుమని ఆదేశించారు. కావేరి తీరమందు గల శ్రీరంగం నందు శ్రీరంగనాథుడు విభీషణునికి ఇచ్చిన మాట ప్రె కారం దక్షిణ దిశ (లంక) వైపు చూస్తు వెలసియున్నదు. అదే విధంగా మన స్తంభాద్రిలో గల రంగనాథ డు (విగ్రహం)దక్షిణ దిశగా చూస్తు మోద్గల్య మహాముని కోరిక మేరకు ఇక్కడ సేద తీరినట్లు స్థల పురాణం తెలి యజేస్తుంది. ఖిఅలంకారప్రియో విష్ణుఖి అన్నట్లు గా నిత్యాలంకార శోభితుడై శ్రీరంగమందు వేంచేసిన శ్రీరంగనాథుడు విహార యాత్ర కు బయలుదేరి స్తంభాద్రి పట్టణంలో గల రంగనాయకుల గుట్టపై గజవాహనాభియుక్తుడై కొలువుదీరినట్లు మనకు చెక్కు చెదరని అనమలు నేటికి కనిపిస్తాయి. శేష సాయి రూపంలో గోదా, శ్రీలక్ష్మి సమేతుడై ఉభయ దేవేరిలతో ఖమ్మంలో కొలువైన రంగనాథున్ని సేవించడమంటే శ్రీరంగంలోని సాక్షాత్తు ఆ శ్రీరంగనాథుడిని సేవించడం లాంటిదని వేదపండితులు తెలుపుతున్నారు. శ్రీరంగనాథున్ని పొందడం కోసం గోదాదేవి ధనుర్మాసవ్రతాన్ని ఆచరించింది. శ్రీరంగ నాథున్ని తన సంకీర్తనలతో సేవించిన గేయమాలలే “తిరుప్పావైఖి. ఈ ధనుర్మాసంలో శ్రీపాంచరాత్ర ఆగమానుసారం పూజ



కా ం ్ ్ర ్ ్ వ ా ల ు నిర్వహించనున్నారు. స్వామి వారికి దర్శించుకునేందుకు ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అర్చకులు తెలిపారు. జిల్లా లోని వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాసోత్స వాలను భక్తి ప్రపత్తులతో నిర్వహించనున్నారు.

# పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

జిల్లాలోని ఏడు మండలాల్లో ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన రెండవ విడుత పోలింగ్ నకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసుకుంటూ ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్, గౌతమ్ పూర్, చుంచుపల్లి తండా, బాబు క్యాంప్, రామాంజనేయ కాలనీ, పాల్వంచ మండలం రంగాపురం, కేశవాపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును



ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు,సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

## అలరించిన సినీ సంగీత విభావరి

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త:**



పద్మ శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా ఆదివారం భక్తరామ దాసు కళాక్షేత్రంలో అర్ధశత గాన స్వరసుధార్చన పసందైన రోజు అనే సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ముందుగా ఘంటసాల వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . తోలుతూ ఆనాటి ఘంటసాల సూపర్ హిట్ పాటలను ఆలపించారు . ఈ కార్యక్రమంలో స్వర సుధ అధ్యక్షుడు కె.మాధవరావు , స్వరసుధ అధ్యక్షుడు కె.మాధవరావు , శ్రీ వి.వి.రెడ్డి , శ్రీ పి జ వినయ్ కుమార్ , పిన్నెల్లి యాదగిరి , కె.వి.రమణారావు , కె.జనార్ధన్ రావు , యం.డి.జాఫర్ ,



ఇసనపల్లి నగేష్ , ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డా "నాగబత్తిని రవి , భలేమంచిరోజు" ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా++ టి.వాసుదేవ్ , నెల నెలా వెన్నెల ప్రధాన కార్యదర్శి శ్రీ అన్నాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్ , యం.పి.డి.ఓ. కళావాచస్పతి, ప్రముఖ వ్యాఖ్యాత శ్రీ జి. రవీందర్ మరియు ప్రముఖ గాయనీ , గాయకులు , సంగీత సహకారం శ్రీ సూర్యతేజ హైద్రాబాద్ మరియు స్వరసుధ బృందం ఖమ్మం వారు పాల్గొన్నారు .




## సమాజంలో నైతిక విలువలు, సద్గుణాలు మరింతగా పెరగాలి

### - మంత్రి తుమ్మల

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్14 ప్రభాతవార్త:**



గాయత్రీ మాత అనుగ్రహంతో మన సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, నైతిక విలువలు, సద్గుణాలు మరింతగా పెరగాలని . రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆకాంక్షి ంచారు. ఖమ్మం పట్టణంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో ఆదివారం అత్యంత ఘనంగా అఖండ జ్యోతి మరియు మాతాజీ జన్మ శతాబ్ది సందర్భంగా నిర్వహించిన 108



కుండముల గాయత్రీ జ్ఞాన మహా యజ్ఞం కార్యక్రమం జరిగింది. ఈ మహాయజ్ఞంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, మాతాజీ జన్మ శతాబ్ది సందర్భంగా ఇలాంటి మహాయజ్ఞాలు ప్రజల్లో ధర్మబోధన, సద్బుద్ధి మరియు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. పూజా కార్యక్రమం అనంతరం యజ్ఞ వేదిక వద్ద మంత్రివర్యులు గారు వేద పండితులను అభినందించి, యజ్ఞ నిర్వహణలో పాల్గొన్న నిర్వాహక కమిటీ సభ్యులను శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, సత్సంగ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని అఖండ జ్యోతి ముందు దీపారాధన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని నిర్వాహకులు సత్కరించారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్

**ఖమ్మం డిసెంబర్ 14, ప్రభాతవార్త:**



రెండవవిడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆదివారం సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు మాట్లాడుతూ..జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ప్రజలు స్వచ్ఛందంగా, పెద్ద ఎత్తున వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ అనంతరం వెను వెంటనే కౌంటింగ్ ప్రక్రియ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ పర్యటనలో తహాశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యం నింపిన ప్రిజన్ మినిస్ట్రీ జూబిలీ వేడుకలు

### - హాజరైన తెలుగు రాష్ట్రాల ఉమ్మడి చైర్మెన్ డాక్టర్ సగిలి ప్రకాష్

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త:**



స్థానిక ఆర్.సి.యం మేత్రాసనం లో రెండు రోజులపాటు తెలంగాణ రాష్ట్ర ప్రిజన్ మినిస్ట్రీ జూబిలీ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. తెలంగాణ ప్రిజన్ మినిస్ట్రీ జూబిలీ వేడుకలను రెండు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి చైర్మన్, ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా



జరిగాయి. ఖమ్మం, నల్గొండ, వరంగల్, ఆసిఫాబాద్ , ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ప్రిజన్ మినిస్ట్రీ మేత్రాసనం బాధ్యులు హాజరయ్యారు. ఈ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉమ్మడి చైర్మన్, బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ కారాగారంలో మగ్గుతున్న ఎంతోమంది జీవితాలలో వెలుగులు చూడాలని, త్వరలో వారికి విడుదల కలగాలని, వెలుపల ఉన్న వారి కుటుంబాలను పరిశీలించి వారిని కూడా తగిన రీతిగా ఆదుకుంటామని, అటువంటి వారికోసం అందరం నిరీక్షణ జీవితం కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిజన్ మినిస్ట్రీ ఖమ్మం కోఆర్డినేటర్ ఫాదర్ గోరంట్ల చార్లెస్, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఫాదర్ థామస్, హైదరాబాద్ కోఆర్డినేటర్ జోన్నెస్ రెడ్డి, వివిధ మేత్రాసన ఇన్చార్జులు , ఫాదర్స్, సిస్టర్స్, వివిధ మేత్రాసనాలకు సంబంధించిన ఎంతోమంది వాలంటీర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైలు నుండి విడుదలైన పిచ్చయ్యను బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ సన్మానించి వారిని కొత్త జీవితంలో జీవించాలని ఆకాంక్షి ంచారు.

## భరతనాట్యంలో చిన్నారుల ప్రతిభ



**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

ఖమ్మం నగరానికి చెందిన అభినయ రుద్ర నాట్యలయం విద్యార్థులు భరతనాట్యం పోటీల్లో ప్రతిభ చాటారు. కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో ఆదివారం సౌత్ ఇండియా డాన్స్ కాంపిటీషన్2025 పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా అభినయ రుద్ర నాట్యలయణ విద్యార్థులు. పలు విభాగాల్లో భరతనాట్య ప్రదర్శనలు ఇచ్చి బహుమతులను గెలుచుకున్నారు. సీనియర్స్, సబ్ జూనియర్ గ్రూప్ విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించగా.. సోలో సీనియర్స్ విభాగంలో రుగ్విజ తృతీయ, సోలో జూనియర్స్ విభాగంలో రితిక ప్రథమ, సోలో సబ్ జూనియర్స్ విభాగంలో వర్ణిక, రోనిక తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. భరతనాట్య గురువు కణతాల ఫణీల్ తో పాటు విజేతలకు అతిథులు, నిర్వాహకులు ట్రోఫీలు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థినులు భాగ్యశాన్ని సహస్ర, హేమశ్రీ నిత్యశ్రీ ప్రహర్షిత, మాన్విత, శాన్వి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు వెండి పళ్ళెం విరాళం

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లోని దుబ్బలపూడి గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి, రామలక్ష్మి లు వెండి పళ్లాన్ని విరాళంగా అందజేశారు. పల్లెం బరువు 680 గ్రాములు ఉండగా... దీని విలువ రూ.1,50,000 ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా వీరికి దేవస్థానం అధికారులు దర్శన ఏర్పాట్లు గావించారు.



## ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**

మణుగూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన పద్మశాలి కులకు చెందిన వార్డు సభ్యులు ఎనగాల మంగతాయి, మిడిదొడ్ల లోకేష్ లతో పాటు సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వర పు రమేష్ ,రుద్ర నాగరాజు, కార్యదర్శులు కుర్రి నరసింహారావు, తాటి సత్యనారాయణ ,సిరిపురం కోటేశ్వరరావు,



గౌరవ అధ్యక్షులు తుమ్మ లక్ష్మీనారాయణ, కొరివి బసవయ్య ,ఉపాధ్యక్షులు గుండ్ల వెంకటేశ్వర్లు (జి. వి )వెనగాల వెంకన్న, ఆమంచి సత్యనారాయణ, వెనగాల ఇస్తారి, దాసరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మ్యూచువల్ క్వార్టర్ కౌన్సిలింగ్‌లు నిర్వహించాలి

**- మణుగూరు ఏరియాడీజీఎం (పర్సనల్)కు**

**టీబీజీకేఎస్ నాయకుల వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మ్యూచువల్ క్వార్టర్ కౌన్సిలింగ్ లు నిర్వహించాలని కోరుతూ ఏరియా టీ బీ జీ కే ఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం ఏరియా అధికార ప్రతినిధి డీజీఎం( పర్సనల్) ఎస్. రమేష్ కు వినతి పత్రాన్ని అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడచిన రెండేళ్లుగా ఏరియా నందు మ్యూచువల్ క్వార్టర్ లు కౌన్సిలింగ్ లు నిర్వహించకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జనరల్ క్వార్టర్, చేంజ్ ఆఫ్ క్వార్టర్, మెడికల్ గ్రౌండ్ కౌన్సిలింగ్ లు నిర్వహిస్తున్న



యాజమాన్యం కార్మిక అవసరాలను గుర్తించి మ్యూచువల్ క్వార్టర్ కౌన్సిలింగ్ లు కూడా నిర్వహించి కార్మికులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ఆయన కోరారు . ముఖ్యంగా. టి బి జి కెయస్ ఇచ్చిన వినతి పత్రం పై అధికార ప్రతినిధి రమేష్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు,గుగులోత్ రమేష్ నాయక్, ఇమ్రాన్, కల్యాణ్ కుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పల ఇరుముడి మహోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**



మణుగూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామివారి ఆలయ ఆవరణలో గల శివాలయం పీఠం సట్టు యాకయ్య గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తొలుత నిత్య పూజలో భాగంగా అగ్రగామి గణపతి, షణ్ముఖ, అలంకార ప్రియునికి అష్టోత్తర శత నామావళి నామాలతో యాకయ్య గురుస్వామి ప్రత్యేక పూజలు చేసి ఆ తర్వాత కన్నె స్వాములతో మొదలుకొని గురుస్వాముల వరకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పిండిగ వెంకట్, మార్త శ్రీనివాసరావు హాజరై మాలదారులకు పూలమాలలు వేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మరెడ్డ విద్యాసాగర్ రెడ్డి, నూ తలపాటి నాగేశ్వరరావు, బోడ బాలాజీ, పెరు స్వాములు అనుమాండ్ల నరేంద్ర రెడ్డి, కనుకు రమేష్, గద, గంట, కత్తి, కన్నె స్వాములు పాల్గొన్నారు.

## సినీ నిర్మాత నల్లా సురేష్ రెడ్డికి సన్మానం..

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**

మణుగూరు మండలంలోని కొండాయిగూడెం గ్రామానికి ఓ ప్రైవేట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుమ్మడి నరసయ్య సినిమా నిర్మాత నల్లా సురేష్ రెడ్డిని ఆదివారం సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి శ్రీనివాస్, సందుపట్ల ఇంద్రారెడ్డి, పంచముఖ వేద గాయత్రి ఆలయ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ అక్కెనపల్లి వసంత చార్యులు



తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా పక్షోత్సవాలు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా హాస్పిటల్ నందు 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ఉద్యోగుల్లో భద్రతా అవగాహన, ఆరోగ్య అప్రమత్తత మరియు ప్రమాదాల నివారణ పట్ల బాధ్యతాభావాన్ని మరింత బలోపేతం చేయడమని శ్రీరాం పూర్ ఏరియా ఆర్కే-8 డిస్పెన్సరీ, డిప్యూటీ సీఎంవో, కమిటీ కన్వీనర్ డాక్టర్ పి. రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ భద్రత అనేది కేవలం నిబంధన మాత్రమే కాకుండా జీవన విధానంగా మారాలన్నారు.. ప్రతి ఉద్యోగి పని ప్రదేశంలో భద్రతా నియమాలను కఠినంగా పాటించడంతో పాటు, హెల్మెట్ తదితర భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన ఉద్యోగులే సంస్థకు అతిపెద్ద బలమని ఆయన తెలిపారు. అనంతరం ఏరియా సింగరేణి కళాకారులు ప్రదర్శించిన మానవ సేవే మాధవ సేవ అనే సందేశాత్మక నాటిక హాజరైన వారిని ఆలోచింపజేయగా ఈ నాటిక ద్వారా ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యం, హెల్మెట్ వినియోగం అవసరం, రక్తదానం – ప్రాణదానం, అలాగే ఆరోగ్యం మరియు భద్రత పట్ల అవగాహన వంటి అంశాలను అత్యంత ప్రభావవంతంగా ప్రదర్శించారు. తొలుత తనిఖీ బృందం ద్వారా ఏరియా హాస్పిటల్‌ను సమగ్రంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, శుభ్రతా నిర్వహణ మరియు భద్రతా ఏర్పాట్లను సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పి. హరిశంకర్ రావు, డీజీఎం (ఐటీ), కార్పొరేట్, డాక్టర్. పి. శేషగిరి రావు, మణుగూరుఎస్.ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి. డి. వెంకట రామారావు,, ఈ. శ్రీనివాస్, మేకల ఈశ్వర్, వి. మదన్ నాయక్ గారు, డాక్టర్ జ్యోతిర్మయి ఎస్. రమేష్ జి. శివప్రసాద్, డాక్టర్ సురేష్ డాక్టర్. ఇన్నయ్య, డాక్టర్ కే.వెంకట రమణయ్య, ఏరియా హాస్పిటల్ వైద్య, పారా వైద్య సిబ్బంది, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి అధికారుల స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ను ఆదివారం ఏరియాలోని పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో నిర్వహించారు. ఈ రెండు మ్యాచ్ లలో జీఎంటీమ్ పీకేఓసీ టీమ్ ఒక్కొక్క మ్యాచ్ గెలిచి సంయుక్త విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. ఇందులో జీఎం టీం కు ఏరియా జీఎం దుర్గం రామచంద్ర కెప్టెన్ గా వ్యవహరించగా, పీకే ఓసీ టీం కు ఏజీఎం పీకేఓసీ పీఓ రమేష్ కెప్టెన్ గా వ్యవహరించారు. ముందుగా జరిగిన మ్యాచ్ లో పీకేఓసీ టీం ఐదు వికెట్ల తేడాతో జీ ఎం టీం పై విజయం సాధించిందని తెలిపారు. ఈ మ్యాచ్ లో సలగల రమేష్, డి వెంకటరామారావు, ఈ.శ్రీనివాస్, వేణుమాధవ్, బైరెడ్డి వెంకటేశ్వర్లు,రమేష్, సురేష్ కుమార్, లింగబాబు,



భూక్య భరత్ కుమార్, వికాస్, సాయిల సురేష్, సర్వర్ నబి సర్వేవరుణ్ కుమార్, వంశీకృష్ణ, మనోజ్ కుమార్, ప్రవీణ్ కుమార్, యుగేందర్, మనోహర్, సాయికుమార్, శివకుమార్ కిరణ్ కుమార్,వెంకట సురేష్, అప్పారావు శ్రవణ్ కుమార్, భార్గవ్, సిద్దార్థ ,బిందు సాగర్,డి నరేష్ సుధాకర్ బాబు,చింత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ కె పురం గ్రామ పంచాయితిలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**ప్రభాతవార్త వెంకటాపురం:**





బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి డి రమ్య ఎన్నికల గుర్తు కత్తెర పై ఓటు ముద్ర వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న బిఆర్ఎస్ నాయకులు. గత 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పనులు విస్తృతంగా ప్రజలకు వివరిస్తున్నారు. బిఆర్ఎస్ సర్పంచ్ గా వి ఆర్ కె పురం గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తున్నారు . ఏ నిధులు అయినప్పటికీ 80 శాతం సిసి రోడ్లు 20 శాతం కంకర రోడ్లు వేసుకొని అభివృద్ధి చేసిన ఘనత ఒక బిఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉందని కాంగ్రెస్ కలబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. ఆరుగారంటీలు 60 అబద్దాలు అనే నినాదంతో ముందుకు వచ్చిన ప్రభుత్వం గ్రామ పంచాయతీల పాలనను విస్మరించిందన్నారు. వీఆర్కే పురం గ్రామపంచాయతీలో మట్టి పోయాక పోగా వీధిలైట్లు కూడా గతి లేని పరిస్థితిలో గ్రామపంచాయతీ ఉందన్నారు. కావున ప్రజలే ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు.వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు వాటర్ ట్యాంకులు కట్టించి ప్రతి వీధిలో నల్లాలు పెట్టించి ప్రజలకు అందుబాటులో ఉన్నామన్నారు.కాంగ్రెస్ పాలనలో రెండున్నర సంవత్సరాలలో గ్రామ పంచాయతీలు పడకేసాయి అన్నారు. పంచాయితీలో పార్కు నిర్మాణం, స్మశాన వాటిక నిర్మాణం , మంచినీటి సౌకర్యం కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. మళ్ళీ మీ ముందుకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా డి రమ్య సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి మీ ముందుకు వస్తున్నారన్నారు. మీ ఓటు కత్తెరకు వేసి గెలిపించి గ్రామపంచాయతీ అభివృద్ధి సహకారం అందించాలని కోరారు.మా గ్రామ పంచాయితీ బాధ్యత మేము చూసుకుంటాం అనే నినాదంతో ప్రచారంలో బిఆర్ఎస్ దూసకపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన పనులే మనకు సంరక్షణ

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లందు ఏరియా లో 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను ఆదివారం ఏరియా హాస్పిటల్ నందు ప్రారంభించినారు. ఈ సందర్భముగా కన్వీనర్ డాక్టర్ పి. రామేష్ బాబు, డి.వై.సి.యం.ఓ ఆర్.కే 8 డిస్పెన్సరి, ఏరియా జి.యం వి.కృష్ణయ్య తో పాటు ఇతర కమిటీ సభ్యులు ఏరియా అధికారులు ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి హాస్పిటల్ బెడ్స్, రక్త పరిక్షల్లో రే గదులు, పి.యం.ఇ రికార్డ్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య విషయంలో మరిన్నిజాగ్రత్తలను తీసుకోని వచ్చిందని, ప్రతి ఉద్యోగి ఆరోగ్యపరమైన రికార్డ్స్ ను సులభంగా కనిపెట్టుటకు సింగరేణి హాస్పిటల్ మేనేజ్ మెంట్ అనే అప్లికేషన్ ద్వారా డిజిటల్ చేసిందని దీనిపై హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అనారోగ్యం తో ఆసుపత్రికి వచ్చే వారితో ఆప్యాయంగా మాట్లాడాలని, వారికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తదుపరి తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.ఆర్.భాను ప్రసాద్ రావు, ఇతర కమిటీసభ్యులు పి.రమేష్ బాబు(డివై.సియంఒ), పి.హరిశంకర్, డి.జి.యం(ఐ.టి), డాక్టర్ పి.శేషగిరిరావు మెడికల్ సుపరిడెంట్ మరియు ఏరియా (డివై.సియంఒ) వెంకట నరసింహారావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.




# ఇల్లెందు వార్త

ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, పార్టీ బలపరిచిన సర్పంచ్లు, వార్డు సభ్యులను గెలిపించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని మర్రిగూడెం, పోలారం, కొమరారం, పోచారం, బోయి తండా, మాణిక్యారం, ముత్తారపు కట్ట, మసివాగు, కొమ్ముగూడెం, మామిడిగూడెం, రొంపేడు, మిట్టపల్లి, విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్, మొండితొగు, రాగబోయిన గూడెం గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే, ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి తన బాధ్యత అని, ప్రభుత్వం నుంచి అత్యధిక నిధులు తీసుకుని పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి, ఆర్థిబలోపేతానికి సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.అనంతరం వివిధ పార్టీల నేతలు కాంగ్రెస్లో చేరగా వారికి కండువాలు కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, పట్టణమండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్లు యదళ్లపల్లి అనసూయ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

-కాటారం గ్రామ అభివృద్ధికై పాటుపడాలి..

-ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి

-కాటారంలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఐత, బట్టు

-కాటారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి జాడీ మహేశ్వరి-రమేష్

-'టూత్ పేస్ట్' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ఈనెల 17న జరుగనున్న మూడవ విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జాడీ మహేశ్వరి-రమేష్కు కేటాయించిన 'టూత్ పేస్ట్' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ రావు కోరారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడవలాంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి 'జాడీ మహేశ్వరి-రమేష్' టూత్ పేస్ట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మంత్రి శ్రీధర్బాబు సహకారంతో కాటారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే సదుద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జాడీ మహేశ్వరి-రమేష్కు కేటాయించిన 'టూత్ పేస్ట్' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి జాడీ మహేశ్వరి-రమేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

కాటారం మండలంలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు వారు తెలిపిన వివరాల మేరకు..మండలంలోని పోతులవాయి సమీపంలో చింతకాని సర్పంచ్గా పోటీ చేస్తున్న ఓ అభ్యర్థికి అక్రమంగా మద్యం తరలిస్తున్న నేపథ్యంలో మాటు వేసి పక్కా సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ సుమారు రూ.20వేల వరకు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు

-కారు పార్టీకి 16, అధికార కాంగ్రెస్కు 12,

ఒక స్థానంతో బోనీ కొట్టిన బిజెపి

నల్లబెల్లి,డిసెంబర్ 14, ప్రభాతవార్త

ఆదివారం జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.ఈ నేపథ్యంలో మండలంలోని 29 గ్రామపంచాయతీలు ఉండగా ఇందులో విపక్ష బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 16మంది గెలుపొందగా,అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 12మంది విజయం సాధించారు.ఇది ఇలా ఉండగా భారతీయ జనతా పార్టీ 14వోట్ల తమ అభ్యర్థులను ఎన్నికల బరిలో దించగా మండలంలోని రంగాపూర్ గ్రామం నుండి బిజెపి అభ్యర్థి గెలుపొందారు.దీంతో నల్లబెల్లి మండలంలో బిజెపి బోనీ కొట్టిందని పలువురు పేర్కొన్నారు.మండలంలోని అధికార కాంగ్రెస్ పార్టీ కంటే బిఆర్ఎస్ పార్టీకి అధిక స్థానాలు రావడం పట్ల ఆంతర్యం ఏమిటని పలువురు గుసగుసలు పలుకుతున్నారు.బిఆర్ఎస్ పార్టీకి అధిక స్థానాలు రావడం అధికార కాంగ్రెస్ పార్టీకి తక్కువ స్థానాలు రావడం పట్ల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులే కారణమా అంటూ,మరోపక్క ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నట్లైనా అని పేర్కొంటున్నారు.ఏది ఏమైనప్పటికీ మండలంలో ఆదివారం జరిగిన రెండో విడత స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడం పట్ల అటు ఎన్నికల అధికారులు ఇటు పోలింగ్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల అధికారులతో పాటు పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.అతి తక్కువ మెజార్టీతో గెలుపొందిన స్థానాలు కేవలం 10లోపు ఓట్లతో గెలుపొందగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 843 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.దీంతో మొత్తంగా మండలంలోని ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.మండలంలోని గెలుపొందిన వార్డు సభ్యుల మెజార్టీతో,ఉప సర్పంచులను సైతం ఎన్నుకున్నారు.ఆయా పార్టీలలో గెలుపొందిన అభ్యర్థుల గ్రామాలలో డీజే మోతలతో విజయోత్సవ ర్యాలీలతో సంబరాలను జరుపుకున్నారు.

## ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:

మణుగూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన పద్మశాలి కులకు చెందిన వార్డు సభ్యులు ఎనగాల మంగతాయి, మిడిదొడ్ల లోకేష్ లతో పాటు సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లను ఘనంగా సన్మానించారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వర పు రమేష్ ,రుద్ర నాగరాజు, కార్యదర్శులు కుర్రి నరసింహారావు, తాటి సత్యనారాయణ ,సిరిపురం కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు తుమ్మ లక్ష్మీనారాయణ, కొరివి బసవయ్య ,ఉపాధ్యక్షులు గుండ్ల వెంకటేశ్వర్లు (జి. వి )వెనగాల వెంకన్న, ఆమంచి సత్యనారాయణ, తదితరులున్నారు.

# అభివృద్ధి కోసం ఆశీర్వదించి మెజార్టీతో గెలిపించండి

-గుమ్మళ్లపల్లి సర్పంచ్ అభ్యర్థి కొండేటి బాలయ్య

-గడపగడపనా ఇంటింటా జోరుగా ప్రచారం

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

అభివృద్ధి కోసం ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొండేటి బాలయ్య విజ్ఞప్తి చేశారు. తనకు కేటాయించిన 'ఉంగరం' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేయడానికి తనను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఇంటింటా ప్రచారానికి వెళ్లిన కొండేటి బాలయ్యకు మహిళలు మంగళ హారతులతో గెలుపొందాలని దీవెనలిస్తూ అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు. గ్రామ అభివృద్ధి ప్రజా సేవ కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రజాసేవలో పునరంకితం అవుదామని పునరుద్ఘాటించారు. ప్రజాసేవ చేయడానికి తమకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంకణాల లత-బక్కిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ
# 87.85శాతం పోలింగ్ నమోదు








అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది.ప్రథమంలో నెమ్మదిగా సాగిన క్రమేపి పోలింగ్ ప్రక్రియ పుంజుకుంది. మొత్తం 25 గ్రామ పంచాయతీలు, 220 వారులకు గాను 26239 ఓట్లు పోల్ కాగా అందులోపురుషులు 12868, స్త్రీలు 13371 మంది ఉన్నారు. దీంతో స్వల్ప చెదురు మదురుఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. కాగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్వి పాటిల్ మండలంలోని అచ్యుతాపురం గ్రామ పంచాయతీలో జరుగుతున్న పోలింగ్ సరళిని సందర్శించి పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదే విధంగా అడిషనల్ కలెక్టర్ విద్యా చందన, అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్‌లు సందర్శించి పర్యవేక్షించారు. ఎంపిడిఓ అప్పారావు, సిఐ నాగరాజుపోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఇబ్బం దులు పడకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు.

# దమ్మపేట పంచాయతీ కాంగ్రెస్ కైవసం

దమ్మపేట రూరల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మేజర్ పంచాయతీ ఎన్నికలలో చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలలో ఫలితాలలో చివరికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పగడాల రమాదేవి విజయం సాధించారు. దమ్మపేట మేజర్ పంచాయతీలో 14 వార్డులలో సిపిఐ 1, జనసేన 1, కాంగ్రెస్ పార్టీ 7 వార్డులలో మొత్తం పొత్తులో భాగంగా 9 వార్డులను కైవసం చేసుకోగా ప్రత్యర్థి పార్టీ బిఆర్ఎస్ కు చెందిన 5 గురు వార్డు సభ్యులు గెలుపొందారు. పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో 461 ఓట్ల మెజారిటీతో పగడాల రమాదేవి విజయం సాధించారు. అధికారికంగా అధికారులు ప్రకటించాల్సి ఉంది.



# మండలంలో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు వీరే

## కాంగ్రెస్ 16, బిఆర్ఎస్ 7, సిపిఐ ఎంఎల్ 2, సిపిఎం 1, స్వతంత్రం 1

అశ్వారావుపేట రూరల్/అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీలకు రెండు పంచాయతీలుమద్దికొండ తాటి రామకృష్ణ (కాంగ్రెస్), రామన్నగూడెం మడకం నాగేశ్వరరావు(స్వతంత్ర) గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 25 గ్రామ పంచాయతీల్లో జరిగిన ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ఈ విధంగా ఉన్నారు. మొద్దుల మాడలో కాంగ్రెస్ అభ్యర్థి చిప్పల పండురెడ్డి 74ఓట్ల మెజార్టీతో గెలుపు. అల్లిగూడెం పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి కుంజా శ్రీనివాస రావు విజయం. అచ్యుతాపురం పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి సరిహద్దుల పోలయ్య విజయం వేదాంతపురంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని తోట వెంకటమ్మ 117 ఓట్ల మెజార్టీతో గెలుపు జమ్మిగూడెం పంచాయతీలో బిఆర్ఎస్ అభ్యర్థి ముద్దిన వెంకటనర్సయ్య విజయం కన్నాయి గూడెం పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి గుజ్జు సంక్రు విజయం పాతరెడ్డిగూడెం పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి ఉమ్మల వెంకటరమణ విజయం నందిపాడు పంచాయతీలో సిపిఎం అభ్యర్థిని కూరం దుర్గమ్మ 399ఓట్ల మెజార్టీతో గెలుపు నారంవారిగూడెం పంచాయతీలో బిఆర్ఎస్ అభ్యర్థిని మనుగొండ నాగమణి గెలుపునారం వారిగూడెం కాలనీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కుప్పాల మంగ విజయం కేశప్పగూడెం పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని సోడెం భారతి గెలుపు దిబ్బగూడెం పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పండా రాజు విజయం అనంతారం పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నునావత్ అనూషాదేవి 36ఓట్లతో విజయంకావిడిగుండ్ల పంచాయతీలో మాస్కలెన్ అభ్యర్థి బాడిస లక్ష్మణరావు విజయం కొత్త మామిళ్ళవారిగూడెం పంచాయతీలో కంగ్రెస్ అభ్యర్థి వగ్గెల లక్ష్మణరావు 163 ఓట్ల మెజార్టీతో విజయం తిరుమలకుంట పంచా యతీలో కాంగ్రెస్ అభ్యర్థి కోర్స రాజేష్ 21 ఓట్ల మెజార్టీతో గెలుపు బచ్చువారిగూడెం పంచాయ తీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెట్టివెంకటేశ్వర్లు 41 ఓట్ల మెజార్టీతో విజ యం మల్లాయిగూడెం పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి సంగం వెంకటనర్సమ్మ గెలుపు గుమ్మ డవల్లిలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసిన పా యం శ్రీదేవి 70ఓట్ల మెజార్టీతో విజయం కోయ రంగాపురంలో "మాస్కలెన్ అభ్యర్థిని సోడెం చినగం గమ్మ గెలుపు ఊట్లపల్లి పంచాయతీలో కాం గ్రెస్ పార్టీ నుండి పోటీచేసిన సత్యం లక్ష్మికుమారి గెలుపు ఆసుపాక పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థిని సోడెం ఆదిలక్ష్మి 20 ఓట్లతో గెలుపు నారాయణ పురం పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థిని మడకం కుమారి 464 ఓట్లమెజార్టీతో గెలుపు వినాయకపురం పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి కొవ్వసి రాజు 200 ఓట్ల మెజార్టీతో గెలుపు

## మండలంలో కాంగ్రెస్ దే హవా......

కోదాడ, డిసెంబర్ 14,ప్రభాతవార్త :

స్థానిక సంస్థల రెండవ విడత ఎన్నికలలో భాగంగా కోదాడ మండల పరిధిలోని 14 గ్రామపంచాయతీలలో ఆదివారం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల హవా కొనసాగింది. మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉండగా కూచిపూడి, చిమ్మిరియాల గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా, 14 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించబడ్డాయి. మండల పరిధిలోని అల్లురు గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి గువ్వల శిరీష 57 ఓట్ల మెజారిటీతో, తొగర్రాయి సర్పంచిగా లిక్కి గురవమ్మ కాంగ్రెస్ 167 ఓట్ల మెజారిటీతో, రామలక్ష్మీపురం సర్పంచ్ గా కాంగ్రెస్ బ లపరిచిన గంగిరెడ్డి తులసమ్మ 164 ఓట్ల మెజారిటీతో, బికె తండా సర్పంచ్ గా బానోతు ఝాన్సీ 35 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అల్వాలపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా సిపిఐ కి చెందిన పోతురాజు సత్యనారాయణ 246 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు.

## విద్యుత్‌వైర్లు తగిలి ఐదు గేదెలు మృతి

అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



విద్యుత్ వైర్లు తగిలి ఐదు పాడి గేదెలు మృత్యువాతకు గురైన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామ సమీపంలో విద్యుత్ హైటెన్షన్ వైర్లు తెగి పడగా గ్రామానికి చెందిన బేతి వెంకటేష్ అనే వ్యక్తికి చెందిన ఐదు గేదెలు అటుగా మేతకు వెళ్ళగా ఆ వైర్లు కాలికి తగలడంతో అవి అక్కడికక్కడే మరణించాయి. దీంతో పశుయజమాని తనను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## ఆర్‌టిసి బస్సుకింద పడి వ్యక్తి మృతి

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



ఆర్‌టిసి బస్సుక్రింద పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన స్థానిక బస్టాండ్ ఇన్‌గేట్ ప్రాంగణంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బస్టాండ్ ఇన్‌గేట్ ప్రాంగణంలో తెల్లవారుజామున పోలీసులు మృతదేహాన్ని గుర్తించారు.కాగా ఇన్‌గేట్ వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదవశాత్తు గుర్తు తెలియనిబస్సు ఢీ కొని ఉంటుందని తెలుస్తుంది. పోలీసులు సంఘటనా స్థలానికిచేరుకొని వారి సహకారంతో తగరం రాంబాబు యువసైన్యం ఆధ్వర్యంలో సంతోష్,అంబులెన్స్ బాజీలు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కాగా మరణించిన వ్యక్తి నడిది వెంకన్న కాగా వేదాంతపురంలో ఓటు వేసేందుకు మండలపల్లి నుండి వస్తున్నట్లు తెలుస్తుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మండలపల్లి సర్పంచ్ పీఠం కాంగ్రెస్ కైవసం
## గుజ్జుల శ్రీనివాసరావు ఘనవిజయం

దమ్మపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



దమ్మపేట మండలం మండలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన గుజ్జుల శ్రీనివాసరావు ఘన విజయం సాధించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని సంపాదించి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం విశేషం. గెలుపు అనంతరం గుజ్జుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలపల్లి గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడుపుతానని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తానని, త్రాగునీరు, పారిశుద్ధం, రహదారులు, వీధి దీపాలు వంటి అవసరమైనసదుపాయాలను మరింత మెరుగు పరుస్తానని తెలిపారు. ప్రతి కుటుంబానికిఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని ప్రకటించారు. ముఖ్యంగాకాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కామేపల్లి లో ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికల పోలింగ్

**కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల వ్యాప్తంగా పంచాయ తీ ఎన్నికల పోలింగ్ ఆదివారం ప్రశాం తంగా విజయవంతంగా సాగింది. మండ లంలో మొత్తం 24 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 6 గ్రామపంచాయతీల లో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. మిగి లిన 18 పంచాయతీల్లో పోలింగ్ ఉద యం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరిగింది. ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి బి.శ్రీనివాసులు, కారేపల్లి సిఐ ఎన్.సాగర్, ఎస్సై పి.శ్రీకాం త్ సారథ్యంలో పోలీసులు భారీ బందోబ స్తు నిర్వహించారు. ముచ్చర్ల పోలింగ్ కేంద్రాన్ని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీజ, కామేపల్లి పోలింగ్ కేంద్రాన్ని జిల్లా పరిశీ లకులు శ్యామ్ కుమార్ ప్రసాద్ సందర్శిం చారు. పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు మండల ప్రత్యేక అధికారి ఎం.వి.మధు సూదన్, ఎంపీడీవో





జీ.రవీందర్, తాసిల్దా ర్ సిహెచ్ సుధాకర్, ఎంఈఓ జి.వెంకట్ పర్యవేక్షించారు. సమస్యాత్మక అతి సమ స్యత్మక గ్రామాల్లో కూడా పోలింగ్ ప్రశాం తంగా జరిగింది. కామేపల్లి, కొమ్మినేపల్లిలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు మహిళా ఓటర్లు ఆసక్తిని కనపరిచారు. అదేవిధంగా కొందరు మహిళలు పసుపు రంగు చీరలు ధరించి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటు హక్కును వినియోగిం చుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చం టి బిడ్డని ఎత్తుకొని పి.రేణుక తో పాటు కొందరు మహిళలు పోలింగ్ కేంద్రానికి తరలివచ్చి ఓటు హక్కును వినియోగించు కున్నారు. వృద్ధులు, దివ్యాంగులు కూడా ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఆసక్తిని కనపరిచారు. ఏది ఏమైనా ఏజెన్సీ మండలమైన కామేపల్లి, రాజకీయ చైతన్యవంతమైన మండలంలో సమస్యాత్మక, అతి సమస్యత్మక గ్రామాల్లో కూడా పోలింగ్ ప్రశాంతంగా విజయవం తంగా ముగియడంతో ప్రజలు, పోలీ సులు, అభ్యర్థులు, రాజకీయ పక్షాల నా యకులు, ఓటర్లు ఊపిరి పీల్చుకున్నారు.

# నేటితో ప్రచారానికి తెర -గ్రామాల్లో ప్రలోభాల జోరు

**కారేపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త**

ఈనెల 17వ తేదీన సింగరేణి మండలం లో జరగనున్న గ్రామపంచాయతీలో ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ప్రచారం సోమవారం తో ముగియనున్నది. దీంతో గ్రామాల్లో విస్తృతంగా అభ్యర్థులు ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండలంలో35 గ్రామ పంచాయతీలకు ఈనెల 17వ తేదీన ఎన్నికల నిర్వహణకు అధికారులు విస్తృతమైన ఏర్పాటు చేశారు. 41 గ్రామపంచాయతీలలో6 పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ పంచాయతీఎన్నికల మూడవ విడత ప్రచారం జోరుగా సాగుతోంది. సర్పంచ్ పదవి దక్కించుకోవాలనే పంతంతో ఎంతైనా ఖర్చు పెట్టడానికి అభ్యర్థులు వెనకడుగు వేయడం లేదు.



పొద్దున ఒక రౌండ్ ర్యాలీలో పాల్గొని ప్రచారం నిర్వహిస్తున్న గ్రామీణ ప్రాంతవాసులు, ఆ తరువాత కూలీ పనులకు పోతున్నారు. సాయంత్రం రాగానే మళ్లీ ఓ రౌండ్ ప్రచారంలో పాల్గొంటున్నారు. సాయంత్రం మందు పోయించి చేతిలో రూ.500 పెడుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం కావడంతో దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను రప్పించడానికి అభ్యర్థులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్లో ఉన్న సాఫ్ట్వేర్ ఉద్యోగులకు కార్లు ఏర్పాటు చేస్తున్నారు. అభ్యర్థులు ఓటర్లకు మద్యం పంపిణీ పూర్తిచేసి డబ్బు పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రత్యర్థి ఇచ్చేదాన్ని బట్టి తాము ఇస్తామని రెండు వర్గాలు వేచి చూస్తున్నాయి. మండల పరిధిలోని ఒక పంచాయతీలో ఓటర్లకు వెయ్యి రూపాయలు పంపిణీ కార్యక్రమం చేపట్టడంతో ప్రత్యర్థి అభ్యర్థి 1500 రూపాయలు ఇచ్చే విధంగా సిద్ధమవుతున్నారు. అదేవిధంగా అనేక పంచాయతీలలో పోటీ చేసే అభ్యర్థులు ఇంటింటి ప్రచారం కార్యక్రమం పూర్తి చేస్తున్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే..గ్రామాల అభివృద్ధి

### కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్ద తుగా ఎమ్మెల్యే ప్రచారం

**ఏన్కూరు, డిసెంబర్ 14, ప్రభాత వార్త**

:కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మండలం లోని బద్రుతండా.. మేడేపల్లి..ే ంపల్లెవాడ.. తూతక్క లింగన్నపేట..కేసుపల్లి..కో దండరాంపురం తండా..రాజలింగాల.. తిమ్మా రావుపేట.. సూర్యతండా..రాయ మాదారం. తదితర గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థు లను గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాలలో నియోజకవర్గ శాసనసభ్యు లు మాలోతు రాందాస్ నాయక్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగు తూ బ్యాలెట్ నమూనాలను చూసి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని ఆ యన అభ్యర్థించారు. .గ్రామం అభివృద్ధి చెందాలన్నా..గ్రామ సమస్యలు పరిష్కారం కావాల న్నా..కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్ల ను ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రములో ఇంకా మూడేళ్ల కాంగ్రెస్ పార్టీ అధికా రం ఉంటుందని..ఎమ్మెల్యేగా నేనుంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభి వృద్ధి చేసుకుందామని ఆయన తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సం బంధించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి..మన చేతుల్లోనే ఉందని. కావు న పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ..కాంగ్రెస్ పార్టీ బలపరిచి న అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తు న్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే గ్రామాలు నిజమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్ర భుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు..సంక్షేమ పథకాలతో ప్రజల్లో వి శ్వాసం పెరిగిందని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేక ప్రజలను మోసం చేసిందని ఆయన గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం..ఉచిత కరెంటు..పేదల కు సన్న వడ్లపై బోనస్..కటింగ్ లేని వడ్లు కొనుగోలు..రెండు లక్షల రుణమా ఫీ..ఆరోగ్యశ్రీ



పరిమితి పెంపు(10 లక్షలు)..రేషన్ కార్డులు..ఇళ్ల పథకం సహా పలు ప్రయోజనాలను ఆయన వివరించారు. రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం గ్రా మాలలో అభివృద్ధి పనులకు నాంది పలికిందన్నారు. ఈ వేగం కొనసాగాలం టే..గ్రామపంచాయతీలలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలని ఆయన పి లుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, మండల అధ్యక్షు డు స్వర్ణ నరేందర్, వేముల కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ని మ్మల నాగేశ్వరరావు, మేడా ధర్మారావు, తాళ్లూరి నవీన్, మొగిలి నాగరాజు, కొ నకంచి రామకృష్ణ, నల్లమల శివకుమార్, మాదినేని లెనిన్, సేవియా, సాయి రో హిత్, సామేలు, గాలిబ్, నన్నే ఖాన్, తోపాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, కాంగ్రె స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొ న్నారు.

## శరణు ఘోషతో మార్మోగిన ఆలయ ప్రాంతం

**... రాజాపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆదివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సన్నిధానం అయ్యప్ప స్వాములు మంచాల భద్రయ్య సందుల భాస్కర్ గౌడ్, నంగునూరు రాజు, బెజగం శ్రీనివాసులు చేపట్టారు. సిద్దిపేట నుండి 25 మంది మాలాధారణ స్వాములు మండలంలోని ఇతర ప్రాంతాల నుండి అనేకమంది స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




## మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లు వీరే

**కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో 6 గ్రామ పంచా యతీలల్లో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగా యి. మండలంలో మొత్తం 24 గ్రామ పం చాయతీలు ఉండగా వాటిలో 6 పంచా యతీలు ఏకగ్రీవమయ్యాయి. వాటిలో 5 పంచాయతీలను కాంగ్రెస్ కైవసం చేసుకో గా హస్తం మద్దతు తో 1 పంచాయతీని సిపిఐ పార్టీ కైవసం చేసుకుంది. ఏకగ్రీవం గా ఎన్నికైన సర్పంచుల వివరములు ఇలా ఉన్నాయి. కెప్టెన్ బంజర పంచాయితీలో అరెం అచ్చమ్మ ( కాంగ్రెస్), జోగ్గూడెం లో భూక్య సైదమ్మ ( కాంగ్రెస్), పాత లింగాలలో కిన్నెర సుజాత ( కాంగ్రెస్), లాల్య తండా లో మాలోత్ సౌజన్య ( కాంగ్రెస్), జగన్నా థ్ తండాలో భానోత్ దీను ( కాంగ్రెస్), ఊట్కూర్ సర్పంచ్ గా ఈసం హనుమం తరావు ( సిపిఐ) ఎన్నిక కావడం జరి గింది. కాగా ఆయా పంచాయతీలలో 67 మంది వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది

## కామేపల్లి లో 87. 03 శాతం పోలింగ్



**కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో ఆదివారం నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 87.03 శాతం పోలింగ్ జరిగిందని మండల ప్రత్యేక అధికారి ఎం.వి.మధు సూదన్, ఎంపీడీవో జి.రవీందర్, తాసిల్దా ర్ సిహెచ్ సుధాకర్ తెలిపారు. మండల పరిధిలోని 18 పంచాయితీల్లో మొత్తం 30,349 మంది ఓటర్లు ఉండగా 26,414 మంది ఓటర్లు ఓటు హక్కును వినియో గించుకున్నారని తెలిపారు. వారిలో 12,950 మంది పురుషులు, 13464 మంది స్త్రీలు ఓటు హక్కును వినియోగించుకు న్నారని తెలిపారు. పంచాయతీల వారీగా పోలింగ్ శాతం నమోదైన వివరాలను కూడా వారు వెల్లడించారు. కామేపల్లి లో 83.28, బర్లగూడెంలో 85.82, బాసిత్ నగర్ లో 93, గరిడేపల్లి లో 88.86, గోవింద్రాల లో 88.97, జాస్తిపల్లిలో 85.46, కొమ్మినేపల్లిలో 86.31, కొత్త లింగాలలో 80.98, మద్దులపల్లి లో 87.38, ముచ్చర్ల లో 84.16, నెమలిపురిలో 92.48, పింజరమడుగులో 89.55, పొన్నెకల్లు లో 86.46, రామకృష్ణాపురంలో 87.45, రుక్కి తండాలో 88.65, సాతానిగూడెం లో 88.08, తాళ్ల గూడెం 89.48, టేకుల తండా పంచాయితీలో 86.75 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు.

## వెన్నుపోటు భయం! సర్పంచ్ అభ్యర్థులకు కంటిమీద కునుకు కరువు.

**ఏన్కూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

: స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో..గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు..తమ ప్రత్యర్థుల కంటే సొంత వర్గం..కట్టప్పల..తోనే ఏ క్కువ భయపడుతున్నారు. వెన్నంటే ఉండి..వెన్నుపోటు పొడిచేవారు తమ టీ మ్ లోనే ఉన్నారన్న అపనమ్మకం అభ్యర్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గు రి చేస్తోంది. ప్రచారంలో ఉత్సా హంగా పాల్గొంటున్న కొందరు కార్యకర్తలు రహ స్యంగా ప్రత్యర్థులకు సమాచారం చేరవేయడం..లేదా ప్రచారం పూర్తయ్యాక ఓటర్లను ప్రభావితం చేయడం వంటి గుసగుసలు వినిపిస్తున్నాయి. టికెట్ ద క్కని అసంతృప్తి వర్గాలు..పగ సాధించుకోవడానికి ఈ అవకాశాన్ని వాడుకుం టున్నాయనే అనుమానంతో..కొందరు అభ్యర్థులు తమ టీంలోని ముఖ్యుల పైనే నిఘా పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ అంతర్గత..కట్టప్పల..బెడద ఎ న్నికల వ్యూహాల గోప్యత ను దెబ్బతిస్తూ..మండల ఎన్నికల వాతావరణాన్ని గందరగోళంగా మారుస్తోంది. పోలింగ్ రోజు వరకు తమ చుట్టూ ఉన్న వారిపై పూర్తి భరోసా ఉంచలేని దుస్థితిలో సర్పంచ్ ఆశావాహులు మదన పడుతు న్నారు.

## యాతాలకుంటలో "తాటి ఈశ్వరి" గెలుపు కోసం ముమ్మర ప్రచారం...

**- ప్రభుత్వ పథకాలే గెలుపుకు సోపానం..**

**సత్తుపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన యాతాల కుంట గ్రామపంచాయతీ ఎస్టీ మహిళ రిజర్వు కావటంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తాటి ఈశ్వరి మోహన్ రావు (ఉంగరం గుర్తుపై) పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో గ్రామంలో దాదాపు రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూటికి నూరు శాతం సీసీ రోడ్లు, కల్వర్టులు, సైడ్ డ్రైన్స్, అర్హులైననిరుపేదలైన కుటుంబాల వారికి ఇందిరమ్మ ఇల్లు, కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధిదారులకు చెక్కులు, ఇలా ఎన్నో అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వ పథకాలు ను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తాటి ఈశ్వరి మోహన్ రావు గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గత ఐదేళ్లు గా తన భర్త తాటి మోహన్రావుసర్పంచుగాగ్రామపంచాయతీలో ప్రజలకు సేవ చేస్తూ ఎన్నో



అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల మధ్య ఉంటూ గ్రామానికి కావలసిన, ప్రజలకు అవసరమైన పనులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గ్రామ కాంగ్రెస్ నాయకుల సహాయ సహకారాలతోగ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగాతీర్చిదిద్దుతానని ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి అధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను తాటి ఈశ్వరిమోహన్రావు ఓటర్లనుఅభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో తాటి ఈశ్వర వెంట కాంగ్రెస్ నాయకులు తమ్మిన రవి ,తురస భానుచందర్, బొట్టు మధుసూదన్ రెడ్డి, వెచ్చ రాంప్రసాద్, రాయల శ్రీకాంత్, ధారావతు రామకృష్ణ, చింతాల లక్షీ ్మనారాయణ, గుర్రం శ్రీకాంత్, వలసపల్లి నాగేశ్వరరావు, తదితర కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొంటున్నారు.

## రేజర్లలో గెలుపు దిశగా కాంగ్రెస్ అభ్యర్థి "భీమిరెడ్డి అరుణ"

**- భారీమెజార్టీతో గెలిపిస్తామంటున్న ఓటర్లు...**

**సత్తుపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థినిగాకాంగ్రెస్ బలపరిచిన భీమిరెడ్డి అరుణ (ఉంగరం గుర్తు) గెలుపు దిశగా ఉరకలు వేస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ల ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా భీమిరెడ్డి అరుణ (ఉంగరం గుర్తు) పోటీ చేస్తూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను పంచాయతీలోని రేజర్ల, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, గుట్ట బజారు, ఓసి కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ ఓటర్లను ఓట్లు అడుగుతూ విస్తృతంగా తిరుగుతున్నారు. అరుణ తనయుడు భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ లకు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ రేజర్ల గ్రామంలో దాదాపు పది కోట్ల రూపాయలకు పైగా హెచ్చించి అన్ని వీధులలో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, నిరుపేదలైన కుటుంబాల వారికి ఇందిరమ్మ ఇల్లు, పేదలకుతెల్ల రేషన్ కార్డులు, వితంతు, వృద్ధులకు పెన్షన్లు తదితర ఎన్నో ప్రభుత్వ పథకాలను అందించి గ్రామాన్ని ఈ రెండేళ్ల కాలంలో



అభివృద్ధి పదం వైపు నడిపించటంతో ఓటర్లు సైతం భీమిరెడ్డి అరుణ ను అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామంలో ప్రచారం చేయటం విశేషం. దీనికి తోడు గ్రామంలో కోట్లాది రూపాయలు విలువైన 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో దాదాపు 8:30 ఎకరాల్లోనిరుపేదలైన 200 కుటుంబాలకు పైగా వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధం చేయటంతో అన్ని వర్గాలకు చెందిన ఓటర్లు భీమ్ రెడ్డి అరుణకు మద్దతు ఇవ్వడం తోపాటు మండలంలో ఏ పంచాయతీకి రాని మెజార్టీ ఈ పంచాయతీలో అరుణకు తెప్పిస్తామని ఓటర్లు బా హాటంగా శబదం చేసి ప్రచారం చేయటం మరో విశేషం. ప్రచారంలో మాజీ సర్పంచులు దేశి రెడ్డి దామోదర్ రెడ్డి, జక్కుల ప్రభాకర్ రావు, దేశి రెడ్డి నాగిరెడ్డి, షేక్ ఖలీల్ రెహమాన్, కాసర్ల రాంబాబు, దేశ్ రెడ్డి బాలకృష్ణారెడ్డి, దేశి రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఇండ్ల శీను, మద్దికుంట్ల వీరబ్రహ్మాం, తడికి మల్ల సుందరమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తడికమళ్ళ అంజయ్య, పలువురు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొంటున్నారు.

## కాంగ్రెస్ బెదిరింపులకు బిజెపి భయపడదు...

**- ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి...**

**సత్తుపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని నియోజకవర్గంలోని రేజర్ల, కిష్టారం, మల్లారం, తల్లాడ, ప్రాంతాల్లోని అభ్యర్థుల గెలుపు కోసం బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ఆదివారం ప్రచారం నిర్వహించారు. బిజెపిఅభ్యర్థులకు మద్దతు తెలిపితే మీకు ఇందిరమ్మ ఇల్లు రావు ప్రభుత్వం నుంచి అందే ఏ సంక్షేమ పథకం మీకు రాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ అభ్యర్థులను బెదిరించటాన్ని నంబూరి తీవ్రంగా ఖండించారు. భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్నారంటేనే ఒక నిబద్ధతతో దేశం కోసం ధర్మం కోసం నిలబడే వ్యక్తులే బిజెపి నుంచి పోటీ చేస్తారని వాళ్లకు అర్థం కావాలి ఇలాంటి తాటాకు చప్పుళ్ళకు బిజెపి భయపడదు వాళ్ళు ఇచ్చే ఈ సంక్షేమ పథకాలు ప్రధానిమోడీ పుణ్యమా అని వాళ్ళు గుర్తుంచుకోవాలి అని ఈ సందర్భంగా నంబూరు గుర్తు చేశారు. మొదటి విడతలో బిజెపి



పార్టీకి గతంలో కంటే ఎక్కువ సర్పంచులు గెలిపించుకున్నారని ఈరోజు జరిగిన ఎన్నికల్లో కూడా అనుకున్నదానికంటే ఎక్కువ స్థాయిలో సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకుంటామని సత్తుపల్లి నియోజకవర్గంలో కూడా పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని దీనిలో భాగంగా రేజర్ల కిష్టారం మల్లారం తల్లాడ బిజెపి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగిందని నంబూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ రమేష్ సత్తుపల్లి మండల అధ్యక్షుడు సాలి శివ జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన మిశ్రా శేషగిరి సత్యనారాయణ రెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

**-ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది**

**చెన్నారావుపేట,డిసెంబర్ 14,ప్రభాతవార్త**

ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఆదివారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఉప్పరపల్లి, లింగాపురం, కోనాపురం, అక్కల్చెడ,చెన్నారావుపేట, తిమ్మరాయిని పహాడ్, పాపయ్యపేట, బోజర్వు,లింగగిరి,ఎల్లాయిగూడెం, బాపునగర్, శంకరం తండా, అమీనాబాద్, ఖాదర్పేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగించారు.

ఆయా గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కావడం లేదన్నారు.మాయమాటలతో అధికారంలోకి వచ్చారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం జరిగిందన్నారు.పార్టీలకు అతీతంగా ప్రజలకు పథకాలు అందించిన ఘనత బిఆర్ఎస్దే అన్నారు. చెన్నారావుపేట మండలంలో తన హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు.అంతే తప్ప ఏ మండలానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉన్న చేసింది ఏమీ లేదన్నారు.పథకాలు నిధులు మంజూరు చేస్తే తామే చేశానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.పల్లె దావకానాలు, రైతు వేదికలు, సిసి రోడ్లు, గోదాములు వంటివి ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్యకర్తలు నాయకులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకత మొదలైంది అన్నారు.




## "కాకర్ల రేవతిని" ఆదరించి ఆశీర్వదిస్తున్న "ఓటర్లు"

**- గంగారం వీధుల్లో ఎన్నికల సందడి...**

**సత్తుపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త:**



గ్రామ సర్పంచి వార్డ్ నెంబర్ల ఎన్నికల పోలింగ్ తేదీ కేవలం రెండు రోజులు సమయం మాత్రమే ఉండటంతో పోటీలో ఉన్న సర్పంచ్ వార్డు సభ్యులు తమ ప్రచారాన్ని వేగవంతం చేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శిఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ల బలపరిచిన, గ్రామ అభివృద్ధి ప్రదాత, మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ల సహకారంతో గంగారం గ్రామ కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి (కత్తెర గుర్తు) గ్రామంలో పలువార్డుల్లో విస్తృతంగా పర్యటించటంతో ప్రజలు ఓటర్లు ఆదరించి ఆశీర్వదిస్తున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లోని గట్టు బజారు ,చాకలి బజారు, యానాదులు బజారు, యాదవ బజార్, పాత ఎస్సీ కాలనీ, నాచారం రోడ్డు, తదితర వీధుల్లో గ్రామ ప్రముఖులు దాసరి మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలోసర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి ప్రచారం నిర్వహించడంతో పై వీధుల్లోని ప్రజలు ఓటర్లు కాకర్ల రేవతి కి అపూర్వ స్వాగతం పలుకుతూ ఆదరిస్తున్నారు. పంచాయతీలోని వార్డుల్లో ఇప్పటికే నాలుగు విడతలుగా ఇంటింటికి తిరిగి తన ఎన్నికల గుర్తైనా కత్తెర గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని, సర్పంచిగా ఎల్లవేళలా మీ మధ్య ఉంటూ మీకు కావలసిన పనులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద దంపతులు, గ్రామ ప్రముఖులు దాసరి మధుబాబుల సహాయ సహకారాలతో పనులు చేసి పెడతానని కాకర్ల రేవతి ఓటర్లకు అభయమిస్తూ ఓట్లు అడుగుతున్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, కోటమర్తి జవహర్లాల్, కోటమర్తి రమేషు, కరాటే రమేష్, జల్లిపల్లి వాసుదేవరావు, కోట శీను, ఎస్కే సుభాని, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపేట సర్పంచ్‌గా భూక్య ప్రవీణ్‌నాయక్ విజయం

**బయ్యారం,డిసెంబర్14,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా భూక్య ప్రవీణ్‌నాయక్ విజయం సాదించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడంతో పాటు గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం, టిడిపి పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య ప్రవీణ్‌నాయక్ సమీప ప్రత్యర్థి మాలోతు ప్రవీణ్ పై 74ఆదిక్యంతో గెలుపొందారు. ప్రధానంగా గ్రామంలో మిగిలిపోయిన అంతర్గత రోడ్ల నిర్మాణాలు, వీదిలైట్ల ఏర్పాటు, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతామన్నారు. పారదర్శకంగా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానన్నారు. తన విజయం కోసం ఆహోరాత్రులు శ్రమించి కష్టపడ్డ ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటానన్నారు. తనను ఆశీర్వదించి గెలిపించిన సీపీఐ, సీపీఎం, టిడిపి నాయకులకు, ఆయా కుల సంఘాల నేతలకు, ప్రజలకు ప్రవీణ్‌నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**నేలకొండపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త:** సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు జరిగిన 36వ నెల నెలా వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో షుగర్, బీపీ, మూర్ఛ వ్యాధులు, పక్షవాతంతో పాటు కీళ్ళు, ఎముకలు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్ లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. జయశ్రీ కంటి హాస్పిటల్ ఖమ్మం వారు కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం రూ.100లకే అందించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రంజిత్ రావెళ్ల ఎంబీబీఎస్ ఎండీ (జనరల్ ఫిజీషియన్ ), డాక్టర్ కొంగర రాకేష్ ఎంబీబీఎస్ ఎంఎస్, (ఆర్థో) కీళ్ల ఎముకల వ్యాధి నిపుణులు డాక్టర్ అడపా జయశ్రీ ఎంబీబీఎస్ ఎంఎస్ ఆప్తమాలజీ (నేత్ర వైద్య నిపుణులు), డాక్టర్ హస్నద్ బాబా ఎంబీబీఎస్ రోగులకు వైద్య సేవలను అందించారు. వైద్య సేవలకు సహకారం అందించిన వసుంధర ఒకేషనల్ కాలేజ్ కన్వీనర్ ఈగ అనిల్ కుమార్, బీపీ చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీషా, వాలంటీర్ లకు ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరు రామారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అందువలన ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన అధునాతన వైద్య సేవలు అందించేందు కోసం నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వైద్య కోసం వచ్చిన వివిధ



గ్రామాల వారికి స్థానిక వ్యాపార ప్రముఖులు మాటూరి శేషగిరిరావు, స్వర్గీయ సుగుణ దంపతుల కుమారుడు మాటూరి సుబ్రహ్మణ్యం అల్పాహారంను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వీ రామిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, మండదపు శ్రీనివాసరావు కొంగర నారాయణరావు, షేక్ జమాల్ పాషా, వాలంటీర్ లు గా సేవలు అందించిన కొత్త సోమశేఖర్, దేవులపల్లి సుధాకర్ రావు, షేక్ అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం, సామాల మల్లికార్జున్, వసుంధర ఒకేషనల్ కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాలలో విజేతలైన సర్పంచ్ లు వీరే

## మండలంలో కాంగ్రెస్ హవా..

**నేలకొండపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** నేలకొండపల్లి మండలంలో ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల లెక్కింపు ఫలితాలలో అధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 32 గ్రామ పంచాయతీలలో మూడు ఏకగ్రీవం కాగా మిగిలిన 29 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ 17, బిఆర్ఎస్ 7, సిపిఎం 2, ఇండిపెండెంట్లు 3 గ్రామ పంచాయతీలు గెలుచుకున్నారు. ఏకగ్రీవమైన మూడు పంచాయతీలు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందినవే కావడం గమనార్హం. మండలంలో కొత్త సర్పంచ్ ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి శీలం వెంకటలక్ష్మి (బిఆర్ఎస్), ముజ్జుగూడెం బొడ్డు వసంత (కాంగ్రెస్ ), చెరువుమాదారం అమరగాని యల్లయ్య (బిఆర్ఎస్ ) , కొత్తకొత్తూరు మాలోతు కళావతి (కాంగ్రెస్), చెన్నారం బట్టిపోతుల నాగమణి (కాంగ్రెస్ ), కొంగర మల్లెంపూడి కృష్ణకుమారి (ఇండిపెండెంట్), రామచంద్రాపురం దుద్దేల పవన్ (కాంగ్రెస్), రాజారాంపేట రాయపూడి రామారావు (కాంగ్రెస్), ఆరెగూడెం





(కాంగ్రెస్), సుర్దేపల్లి గరిడేపల్లి సుజాత (కాంగ్రెస్), బుద్ధారం మేళ్లచెరువు సత్యం (కాంగ్రెస్), శంకరగిరితండా















వద్దే విశాల (ఇండిపెండెంట్) గువ్వలగూడెం రావెళ్ల జ్యోతి (కాంగ్రెస్), తిరుమలాపురంతండా కమదన ప్రవీణ్ (బిఆర్ఎస్) అమ్మగూడెం పొట్ట లక్ష్మి (ఇండిపెండెంట్), రాజేశ్వరపురం దండా రంగయ్య (బిఆర్ఎస్), సదాశివపురం పాలపాటి సురేష్ (కాంగ్రెస్), కొనాయిగూడెం కోటి సైదారెడ్డి (బిఆర్ఎస్), ముఠాపురం ఏలూరు రామారావు (సిపిఎం), అనాసాగారం బొడ్డు రాంబాబు (సిపిఎం), భైరవునిపల్లి గుండపనేని లక్ష్మణరావు (కాంగ్రెస్), రాయగూడెం బోయిన వేణు (కాంగ్రెస్), కొరట్లగూడెం కొత్తపల్లి త్రివేణి ధరావత్ సరోజినీ (బిఆర్ఎస్), బోదులబండ కట్టెకోల నాగార్జున (కాంగ్రెస్), పైనంపల్లి కుక్కల నరేష్ కాంగ్రెస్), నాచేపల్లి మోనిక (కాంగ్రెస్), అప్పలనరసింహపురం మన్నే రాజేశ్వరి (కాంగ్రెస్), మంగ్రాజుపల్లి లావూరి కోటేశ్వరరావు (కాంగ్రెస్), మంగాపురంతండా ధీరావత్ అశోకరాణి (కాంగ్రెస్) గెలుపొందారు. అలాగే, ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఆచార్ల గూడెం కొలిక పొంగు ఉప్పలమ్మ (కాంగ్రెస్), అజయ్ తండా తేజవత్ శివాజీ(కాంగ్రెస్), కట్టుకాచారం నెల్లూరి మోహన్ రావు (కాంగ్రెస్)లు ఉన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థానంలో ఈఓ ఆకస్మిక తనిఖీలు

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట లక్ష్మి నర్సింహ స్వామి దేవస్థానం శివాలయం ఎదురుగా గల పాత ప్రసాద టికెట్ కౌంటర్ స్థలంను సందర్శించి పరిశీలించారు. ఈ స్థలాన్ని భక్తులకు మరింత ఉపయోగకరంగా వినియోగించేలా తగిన నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తులతో దేవస్థానం ఈఓ మాట్లాడి, ప్రసాదం పంపిణీ నాణ్యత, క్యూల నిర్వహణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తుల నుండి వచ్చిన సూచనల మేరకు సంబంధిత విభాగాలకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ప్రసాదం విభాగంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, భక్తులతో కలిసి ప్రసాదం కౌంటర్లను పరిశీలించారు. సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరు, భక్తులతో వారి ప్రవర్తనను గమనించి, కౌంటర్ల వద్ద భక్తులతో మాట్లాడి ప్రసాదం నాణ్యతపై సమీక్షించారు. ప్రసాదం నాణ్యతను ఎల్లప్పుడూ ఉన్నతంగా ఉంచాలని ప్రసాదం విభాగ అధికారులను ఆదేశించారు. నాణ్యతలో లోపాలు కనుగొనబడితే



కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటర్లలో టికెట్ స్కానింగ్ విధానాన్ని కూడా పరిశీలించారు. భక్తుల అభిప్రాయాల ప్రకారం అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కియోస్క్ ప్రాంతాలను పరిశీలించి, కియోస్క్ యంత్రాల పని తీరును సమీక్షించారు. భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ ప్రాంతంలో మరో కొత్త కియోస్క్ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవాలయ ప్రాంగణంలో రానున్న వైకుంఠ ఏకాదశి కార్యక్రమానికి సమబంధించిన ప్రాంతాలను పరిశీలించి, భక్తుల సౌకర్యం, శ్రేయస్సు కోసం మెరుగైన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన సూచనలు చేశారు.దాతల విభాగం లో కూడా ఆకస్మిక తనిఖీ నిర్వహించి, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. దాతల విభాగంలో అందుబాటులో ఉన్న వివిధ పథకాల వినియోగంపై భక్తులతో మాట్లాడారు. ఆ విభాగంలోని సిబ్బంది భక్తులకు అన్ని పథకాలు, వాటి లాభాలను స్పష్టంగా, మర్యాదపూర్వకంగా వివరించాలని ఆదేశించారు. ఇట్టి జారీ చేసిన ఆదేశాలపై సంబంధిత అన్ని విభాగాలు తక్షణమే చర్యలు తీసుకుని, భక్తులకు మెరుగైన సేవలు, పారదర్శకత, సంతృప్తిని అం దిం చేలా పనిచేయాలని సూచించారు. భక్తుల సౌక ర్యం, సేవల నాణ్యత, పారదర్శకతను మరిం త మెరుగుపరచడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు . భక్తుల నుండి వచ్చి న సూచనలను పరిగణనలోకి తీసుకుని, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ తక్ష ణమే సరిదిద్దు చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాం టి లోపాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చేశారు.




# మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతం





**నేలకొండపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త:** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారం నేలకొండపల్లి మండలం నందు ప్రశాంతంగా ముగిశాయి. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో 3 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా 29 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. మండలంలో 91.01 శాతం ఎన్నికల పోలింగ్ నమోదయింది. పురుషులు 20,677 మంది, స్త్రీలు 22,480 మంది మొత్తం 43,858 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరెగూడెం గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. వరి గడ్డి వాములను దగ్ధం చేసుకున్నారు. ఆదినారాయణ అనే వ్యక్తికి తీవ్ర గాయాలైయ్యాయి. నేలకొండపల్లి, మోటాపురం, ముజ్జుగూడెం తదితర గ్రామాలలో స్వల్ప ఘర్షణలు మినహా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగలేదు. పోలింగ్ కోసం ఓటర్ లను పోటీలు పడి పోలింగ్ కేంద్రాలకు తరలించారు. పోలింగ్ కేంద్రాలను డీసీపీ బి.రామానుజం సందర్శించారు. ఎలాంటి గొడవలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగాపురంతండా, కోనాయిగూడెం తదితర కేంద్రాలలో పోలింగ్ సమయం అయిపోయిన తర్వాత ఓటర్ లు పోలింగ్ కేంద్రంకు రావటంతో అధికారులు అనుమతించలేదు. దీంతో నిరాశగా వెనుతిరిగారు. పలు పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులను అధికారులే పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకెళ్లారు. సుర్దేపల్లి లో 96.01 శాతం, చెరువుమాధారంలో 85.23 శాతం పోలింగ్ జరిగింది.

# స్వతంత్ర అభ్యర్థి నాగరాజు మృతి

**నేలకొండపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా ఓ స్వతంత్ర అభ్యర్థి మృతి చెందిన ఘటన జిల్లాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన దామాల నాగరాజు (40) పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థి గా ఎన్నికల బరిలో నిలిచారు. సూర్యాపేట జిల్లా కోదాడ లోని



ఓ ప్రవేట్ కాలేజీలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. గత నామినేషన్ ల విత్ డ్రా సందర్భంగా అనుకోకుండా దామాల నాగరాజు పడిపోవడంతో ఖమ్మంలోని హాస్పిటల్లో వైద్యం కోసం చేర్పించారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం దామాల నాగరాజు మృతి చెందాడు. సర్పంచ్ అభ్యర్థి బరిలో ఉండి పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో దామాల నాగరాజు మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. దామాల నాగరాజు బ్రెయిన్ డెడ్ తో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

# ఎన్నికల ప్రక్రియను పరిశీలించి న ఎస్పీ

**మునగాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాధవరం, కలకోవ, మునగాల గ్రామాలలో రెండవ విడత లో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలపోలింగ్ ప్రక్రియను ఆదివారం జిల్లా ఎస్పీ నరసింహా సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియను, పోలీసు బందో బస్తును ఆయన పరిశీలించారు, పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును ఉపయోగించుకుని బయటకు వస్తున్న వృద్ధునితో మాటకలిపి వృద్ధుని అనుభవాలను ఆయన అడిగి తెలుసుకున్నారు., ఓటు వేసినట్లు వృద్ధుడు సంతోషం వ్యక్తపరిచారు. ఎన్నికల ఫలితాల అనంతరం మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి ఘర్షణలు చెలరేగకుండా స్థానిక పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ స్థానిక పోలీసులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం... నరకం...

**భద్రాచలం..చర్ల ప్రధాన రహదారిపై నరకయాతన పడుతున్న ప్రయాణికులు**

**దుమ్ము ధూళితో ప్రజా ఆరోగ్యానికి పెనుముప్పు..**

**స్వచ్ఛందంగా రహదారిపై నీళ్లు చల్లుకుంటున్న ప్రజలు**





**దుమ్ముగూడెం ప్రభాతవార్త**

భద్రాచలం.. చర్ల ప్రధాన రహదారిపై ప్రయాణం నరకయాతనగా మారింది గతంలో ఎప్పుడూ చూడని విధంగా రహదారి మొత్తం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ ప్రధాని రహదారిపై ప్రయాణించే వాహనదారులు నానాయాతన పడుతున్నారు రహదారి మరమ్మత్తులు నిర్మాణం కోసం అనేక పార్టీలు సంఘాలు ప్రజలు ఆందోళనలు పోరాటాలు చేసిన పిదప తెలంగాణ భూగర్భ శాఖ అధికారులు రహదారిపై గోతులు పూడ్చేందుకు నామమాత్రపు నిధులతో పనులు చేపట్టారు అట్టి పనులు నాసిరకంగా చేయడంతో మరల గోతులు ఏర్పడ్డాయి కేవలం వెట్ మిక్స్ పరిచి రోలింగ్ చేయకుండా వదిలి వేయడంతో మరల గోతులు యధాస్థితికి చేరుకున్నాయి వెట్ మిక్స్ వేసిన చాలా రోజుల తర్వాత తారుతో ప్యాచ్ వర్కు చేయడం మొదలుపెట్టడంతో అట్టి తారు కూడా వాహనాల రాకపోకలకు లేచిపోయి దుమ్ము ధూళితో ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నాయి ప్రధాన రహదారి పై వెళ్లాలంటేనే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ఇసుక లారీలు అధికంగా తిరగడంతో రహదారిపై దుమ్ము, ధూళితో లేచి ప్రజల ఆరోగ్యం పెనుముప్పుగా మారింది ములకపాడు లక్ష్మీనగరం గ్రామాల మధ్య రహదారిపై ప్రయాణం భయాందోళనకు గురిచేస్తుంది

### స్వచ్ఛందంగా రోడ్డుపై నీళ్లు చల్లుకుంటున్న ప్రజలు..

రహదారి మరమ్మత్తులు పేరుతో గోతులు ఏర్పడిన చోట వెట్ మిక్సుతో మరమ్మత్తులు చేసిన భూగర్భ శాఖ అధికారులు దానిపై తారు



వేయకపోవడంతో దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు నుండి లక్ష్మీనగరం వరకు ప్రధాన రహదారి పై దుమ్ము దూలతో నిండిపోయి రోడ్డు ఇరువైపులా ఉన్న ఇళ్లల్లోకి భారీగా దుమ్ము చేరుతుంది దీంతో చేసేదేమీ లేక స్వచ్ఛందంగా ప్రజలు తమ ఇంటి ముందు దుమ్ము ధూళి పైకి రాకుండా ప్రధాన రహదారిపై నీళ్లు చల్లుతున్నారు ప్రతిరోజు నీళ్లు చల్లుకోవడం ఏమిటి పాట్లు అంటూ వాపోతున్నారు భారీగా దుమ్ము ధూళి ప్రధాన రహదారిపై నిండిపోవడంతో పలు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధాన రహదారి దుస్థితిపై తగిన చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు



పర్ణశాలను సందర్శించిన భద్రాచలం జడ్జి

దుమ్ముగూడెం. ప్రభాతవార్త

భద్రాచలం జ్యుడీషియల్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ దంపతులు ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను సందర్శించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు జడ్జి శివనాయక్ దంపతులను సాదరంగా ఆహ్వానించారు అనంతరం జడ్జి దంపతులు శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయం ప్రక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని తిలకించారు సీత వాగు వద్ద ఉన్న సీతమ్మ వారి నార చీరల ప్రదేశాన్ని సందర్శించారు పర్ణశాల యొక్క ప్రాశస్త్యాన్ని ఆలయ సిబ్బంది వారికి వివరించారు

## ఈ నెల 16న పెన్షన్ అదాలత్

**మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**



మణుగూరు ఏరియా లో ఈ నెల 16న (మంగళవారం) ట్రైపా ర్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్ ప్రయస్ సమావేశాలు నిర్వ హించనున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన ఆదివారం విలేకరుల తో మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్), కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ఉదయం 10.00 గంటలకు, ఎం.వి.టి.సి, పైలెట్ కాలనీ మణుగూరు ఏరియా నందు పెన్షన్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారుఏరియాలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో పనిచేసి పదవీ విరమణ పొందిన మాజీ సింగరేణీయులు, తాము పొందుతున్న పెన్షన్‌కు సంబంధించి ఏవైనా సమస్యలు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే, సంబంధిత ధృవీకరణ పత్రాలతో ఈ నెల 16న ఉదయం 10.00 గంటలకు పై పేర్కొన్న స్థలంలో నిర్వహించబడే పెన్షన్ అదాలత్‌కు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అయన తెలిపారు.

# ఖమ్మం రూరల్‌లో కాంగ్రెస్‌కు భంగపాటు

**సీపీఎం, బీఆర్ఎస్ కూటమి ప్రభంజనం**


**ఖమ్మం రూరల్ డిసెంబర్ 14, ప్రభాతవార్త:** ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి భంగపాటు ఎదురైంది. ఆశించిన మేరకు ఫలితాలు సాధించలేకపోయింది. ప్రతిపక్ష పార్టీలు అనూహ్యంగా మంచి ఫలితాలు సాధించి తమ సృష్టిలో స్థానాన్ని పదిలం చేసుకున్నాయి. మండలంలో మొత్తం 21 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో రెండు పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. వీటిలో పల్లెగూడెం, దారేడు పంచాయతీలు సీపీఐ పార్టీకి చెందిన సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మిగిలిన 19 పంచాయతీలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి. 91.03 శాతం పోలింగ్ నమోదు అయింది. అందులో కాంగ్రెస్ పార్టీకి మొత్తం 8 పంచాయతీలలో విజయం సాధించగా, సిపిఎం పోటీ చేసిన నాలుగు స్థానాల్లో విజయ దంక మోగించారు. మరో ఐదు స్థానాల్లో గులాబీ కారు విజయ్ పదంలో దూసుకుపోయింది. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన గ్రామాలలో కస్నాంతండాలో కాంగ్రెస్ అభ్యర్థి పాపానాయక్ సీపీఐపై గెలుపొందారు. పోలిశెట్టిగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి కళ్లెం జాన్ రెడ్డి గెలుపొందారు. పోలేపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి బత్తినేని మహేష్ గెలుపొందారు. తనగంపాడులో కాంగ్రెస్ అభ్యర్థి జర్పుల అశ్విని గెలుపొందారు. మంగళగూడెంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మేకల సత్యనారాయణ విక్టరీ సాధించారు. ఆరెంపుల



కాంగ్రెస్ అభ్యర్థి బండి సతీష్ గెలుపొందారు. తల్లంపాడులో కాంగ్రెస్ అభ్యర్థి కుమ్మరి అంబేడ్కర్ గెలుపొందారు. అదేవిధంగా ఆరెకోడు తండాలో కాంగ్రెస్ అభ్యర్థి జి.శంకర్ గెలుపొందారు. బిఆర్ఎస్ అభ్యర్థులు పంచాయతీలలో గోళ్ళపాడులో బిఆర్ఎస్ అభ్యర్థి గుండు శ్రావణి గెలుపొందారు. తీర్థాలలో బిఆర్ఎస్ అభ్యర్థి భూక్యా శైలజ విజయ దంక మోగించారు. చింతపల్లిలో బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెంపుల మరియమ్మ తిరుగులేని విజయాన్ని సాధించారు. కొండాపురంలో బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి పద్మ, కామంచికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బొప్పి ప్రభాకర్ విజయ్ దుందుభి మోగించారు .సీపీఎం నాలుగు స్థానాల్లో పోటీ చేసి 4 పంచాయతీల్లో భారీ మెజార్టీతో విజయ సాధించారు. అందులో పొన్నెకల్లులో సీపీఎం అభ్యర్థి కోటి శ్రీనివాస్ రావు 510 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఆరెకోడులో సీపీఎం అభ్యర్థి ఆరెంపుల రమాదేవి 93 ఓట్లతో గెలుపొందారు. కాచిరాజు గూడెంలో సీపీఎం అభ్యర్థి మలోత్ హరి 125 ఓట్లతో తిరుగులేని విషయాన్ని సొంతం చేసుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎం.వెంకటాయపాలెం సీపీఎం అభ్యర్థి వేగినాటి విజయ్ కుమార్ 914 ఓట్లతో ఘన విజయం సాధించారు. సీపీఐ ఒక స్థానంలో విజయం సాధించింది. గూడూరు పాడులో పుచ్చకాయల శ్రీదేవి గెలిచారు. పడమటి తండా స్వతంత్ర అభ్యర్థి బోడ భీమా నాయక్ గెలిచారు. పోటీ చేసిన నాలుగు స్థానాల్లో విజయ దుందుభి మోగించిన సీపీఎం అభ్యర్థులను సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,పాలేరు డివిజన్ ఇన్చార్జి బండి రమేష్,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్ అభినందనలు తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

# సమస్యాత్మక గ్రామాలలో పర్యటించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**



సమస్యాత్మక గ్రామాలలో పోలింగ్ సరళి, బందోబస్త్ ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు పరిశీంచారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ రెండో దశ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన గంధసిరి, చేగొమ్మ, చెరువుమాదారం, తల్లంపాడు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ సందర్శించి ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు సూచించారు.

# ఎన్నికల ఏర్పాట్లో అధికారులు విఫలం

**-అధికార పార్టీకి ఎన్నికల అధికారులు అనుకూలంగా పని చేశారు**

**-పదవితో పనిలేదు .. స్థానికుడిగా నేను ప్రజలకు అంకితం**

**-ఐటీసీని ఎండగట్టడమే ధ్యేయం**

**-వేలంలో అమ్ముతున్న ఉద్యోగాలు .. పరిస్థితిని బట్టి రేట్లు**

**-ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు.. ఎంతమంది ఉద్యోగులున్నారో లెక్క చెప్పాలి**

**-నర్సరీని సారపాకకు పట్టుకొని వచ్చేందుకు కృషి**

**-ఈసారి జెడ్పిటిసి బరిలో ఉంటా**

**-పాత్రికేయుల సమావేశంలో ధరావత్ చందు నాయక్**



సారపాక, ప్రభాత వార్త :

ఎన్నికల ఏర్పాట్లలో అధికారుల విఫలమయ్యారని మాజీ సర్పంచ్ ధరవత్ నాయక్ ఆరోపించారు. సారపాక లోని వాసవి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అధికారులు పంచాయతీ ఎన్నికలను అధికార పార్టీకి అనుకూలంగా మార్చారని ఆరోపించారు. పోలింగ్ సమయానికి అయిపోతే సుమారు ఐదు గంటలు బ్యాలెట్ బాక్సులను అక్కడే ఉంచారని తెలిపారు. దీని ద్వారా లెక్కింపు చాలా ఆలస్యమైందని, బ్యాలెట్ బాక్స్ను ప్రభుత్వానికి సంబంధించిన పాఠశాల లేదా కళాశాలలో పెట్టకుండా ప్రైవేట్ సంస్థకు చెందిన ఐటిసికు చెందిన స్కూల్కు తరలించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఎటువంటి స్వస్తిక్ ముద్ర లేని బ్యాలెట్ పేపర్లు నుంచి 50-225 వరకు వచ్చాయని తెలిపారు. మొత్తం 10, 913 ఓట్లు పోలవ్వగా 600 ఓట్లు తక్కువ అయ్యాయని తెలిపారు. ఇదేమిటి అని ఎన్నికల అధికారులను అడగగా ఓట్లు వేసిన వారు తర్వాత వచ్చే రసీదుగా భావించి ఇంటికి తీసుకువెళ్లి ఉంటారని ఎన్నికల అధికారి బదులు ఇవ్వడం హాస్యస్పదమని అన్నారు. ఈ విడ్డూరాలు చూడటానికి మీడియాని కూడా అనుమతించలేదని, ఈ ఘటనను తీవ్రంగా పరుగణిస్తున్నామని తెలిపారు. అంశంపై భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచారించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఖచ్చితంగా ఎన్నికలు ట్యాలీ అయ్యాయని ఆరోపించారు. కావున కచ్చితంగా ఈ ఎలక్షన్ రద్దయి మరల పెట్టేవరకు కృషి చేస్తానని తెలిపారు.రానున్న జడ్పిటిసి ఎన్నికల్లో సారపాక స్థానం ఎస్టి జనరల్ కావడంతో తప్పకుండా జెడ్పిటిసి బరిలో నిలుచుంటానని తెలిపారు.

**-పదవితో పనిలేదు .. ప్రజల గొంతుకనవుతా**

సర్పంచ్ పదవే లక్ష్యంగా ఏనాడు పనిచేయలేదని, ప్రజాక్షేమమే ధ్యేయంగా పనిచేశానని అన్నారు. అదేవిధంగా సర్పంచ్ పదవి ఉన్నా లేకున్నా .. ప్రజా గొంతును అవుతానని ఐటీసీని ఎండగడతానని చందునాయక్ అన్నారు. ఐటీసీ పీఎస్పీడీ చేసే అకృత్యాలను ఎండగడతానని, ఐటీసీలో ఉద్యోగం కోసం పెట్టే పరీక్షలు ఎవరికి అంతుచిక్కడం లేదని, ఎక్కడ లేని ప్రశ్నలు ఎరుకొచ్చి పరీక్ష పెడతారని మండిపడ్డారు. అనంతరం ప్రశ్నపత్రాన్ని, జవాబు పత్రాన్ని స్వాధీనం చేసుకుని బయటకు రాకుండా చేస్తారని వెల్లడించారు. ఇటీవల పరీక్షలో 186 మంది ఎంపికయ్యారని, వారిలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పాలని అన్నారు. అసలు ఐటీసీ ద్వారా వెలువడే విషవాయువును పీలుస్తున్న సారపాక స్థానికులకు ఎంత మేరకు ఉద్యోగాలు ఇచ్చారో తెలపాలని, ఐటీసీ పేరుతో కాంట్రాక్టర్లు యువత అవసరాన్ని బట్టి వేలం వేసి డబ్బులు వసూలు చేసి ఉద్యోగాలు ఇస్తున్నారని, ఉద్యోగాలు మొత్తం స్థానికేతరులకే ఇస్తున్నారని ఆరోపించారు. ఐటీసీ పీఎస్పీడీ పరీక్ష రాసి ఉత్తీర్ణులైన పిలిచి డ్రా పద్ధతిని ఉద్యోగాలు ఇస్తే పేద, మద్యతరగతి ప్రజలకు న్యాయం జరుగుతుందని హితవు పిలికారు. అదేవిధంగా ఐటీసీ ద్వారా నడిపిస్తున్న నర్సరీని వేరే ప్రాంతంలో ఏర్పాటు చేశారని, అదే నర్సరీని సారపాకకు తీసుకుని వస్తే స్థానిక మహిళలకు ఉపాధి లభిస్తుందని, ఇక్కడిని తీసుకుని వచ్చిన అనంతరం మహిళకే కాంట్రాక్టర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేను సర్పంచ్గా పోటీ చేసి ఓడిపోతే వేరే ప్రాంతాలకు వెళ్తానని ప్రత్యర్థులు తప్పుడు చేస్తున్నారని, అదేమి ఉండదని, ఎవరికి ఏ అవసరం వచ్చినా నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని తెలిపారు. సమావేశంలో చందునాయక్ వెంట సహచరులు, అభిమానులు పాల్గొన్నారు.